సంవత్సరం 13 సంచిక 184 రిజిస్టరు నం. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 24-8-1960 బుధవారం సంపాదకుడు: ఎన్. సరోత్తమరెడ్డి ఎం. ఎ. 6 పేజీలు: 7 నయాపైసలు

101298

పాలై బ్యాంకు డిపాజిటర్లకు డబ్బుచెల్లింపు

కొత్తఢిల్లీ, ఆగస్టు 23: పాలై సెంట్రల్ బ్యాంకులో కొద్దిమొత్తాలుదాచుకున్న వారికి రు. 250 మేరకు పూర్తిగా చెల్లించబడగలదని ఆర్థికమంత్రి మురార్జీ దేశాయి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ప్రభుత్వం ఇందుకుగాను బ్యాంకింగు చట్టాన్ని సవరించగలదని బ్యాంకులు రద్దుచేయబడే సమయంలో ప్రస్తుత చట్టాన్ని అనుసరించి డిపాజిటర్లకు రు. 100 వరకు చెల్లించుటకు అవకాశముకలదని శ్రీ దేశాయి తెలిపారు ఇంకా ఇతర డిపాజిటర్లు ఉద్యోగుల వేతనాలు మొదలగు క్లెయిములు చూడవలసి ఉన్నదని ఇందుకుగాను మొదలు బ్యాంకు ఆస్తి అప్పులు పంపకానికై లఘించేడబ్బు తేల్చబడగలదని ఆర్థికమంత్రి సూచించారు.

పి. సి. సి. వర్గాలలో సామరస్యానికి ఇంకా అవకాశం

మద్రాసు, ఆగస్టు 23: హైదరాబాదునుండి ఇక్కడికి తిరిగివచ్చిన మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్ విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులు ప్రశ్నలకుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులోని రెండు వర్గాలవారిలో విభేదాల సమన్వయానికి ఇంకా సంప్రదింపులు కొనసాగుతూనే ఉన్నాయని తాను 25వ తేదీన ఎన్నుకోబడవలసిన ప్రదేశ్ ఎన్నికల కమిటి నిర్మాణంగూర్చి ఒక అంగీకారానికి రావడానికి వారికి వ్యవధికలదని తెలిపారు. కాంగ్రెస్ సంస్థ ప్రయోజనాలదృష్ట్యా పోటీదారుల నర్దుబాటు చేసుకోవలసినదిగా తాము సలహా ఇచ్చామన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ వర్గాలలో సామరస్య సాధనకృషి వైఫల్యం

కసైరాష్ట్రానికి కాంగో సేనల ప్రయాణం

అక్కడి కొండజాతుల పోరాటాన్ని అణచడానికి పంపుతున్నట్లు లుముంబా

లియొపాల్డువిలీ, ఆగస్టు 23

ఇటీవలనే స్వాతంత్ర్యం ప్రకటించిన మరో కాంగో రాష్ట్రమగు కసైలో కొండజాతి ప్రజలమధ్య పోరాటాన్ని అణచి పరిస్థితిని అదుపులో ఉంచడానికి కాంగో సేనల్ని విమానాలలో లులాబోర్గుకు పంపడం ప్రారంభించారు.

ప్రస్తుత దశలో యీ సేనలు 100 వరకు మాత్రమే పంపబడగలవట.

కసై రాష్ట్రం కటాంగా రాష్ట్రంతో కలిసి ఫెడరేషన్ యేర్పాటు చేసుకోవాలని తలపెడుతున్నది. కటాంగా ధోరణిలోఉన్న కసై రాష్ట్రం వైపు కాంగోప్రధాని లుముంబా తన సేనలని నడిపించ బూనడం ఇదేప్రథమం.

కాంగోపై భద్రతాసంఘ చర్చల పట్ల కాంగోఅధికారవర్గాలవారు అనుకూలమయిన వ్యాఖ్యలేచేసినట్లుకూడ తెలుస్తున్నది. బెల్జియం మిలిటరీసాంకేతిక నిపుణులు ఇతరులు వెళ్ళిపోతున్నారనీ కాగా ప్రస్తుతం వాతావరణము మంచిగా నేతోస్తున్నదనీ, కాబట్టి ఇప్పుడు సహాయానికై స్నేహరాజ్యాలను అభ్యర్థించే మాటేరాదనీ లుముంబా ప్రతినిధి అన్నాడు.

తాము జనముకున్నంత బలం, కుడ్డతనము అంతర్జాతీయరంగంలో లభించేదని లుముంబా భావించాడట.

కసైరాష్ట్రంలో లులాబా, బలూబా జాతులమధ్య కొట్లాటలు జరిగి చాలామంది చనిపోయారని తెలిసింది

అయితే కాంగో సేనలు కటాంగా సరిహద్దులలోకి పంపబడుతున్నట్లు మాత్రం తెలియడం లేదు.

నిన్న కాంగోలో పనిచేయడానికై బెల్జియం ఆర్మీ రిపబ్లిక్‌నుండి 700 మంది సైనికులు వచ్చారు. వీరితో మొత్తం కాంగోలోని సమితి దళాల బలం 15 వేలు అయింది వీరిలో అందరికన్న ఎక్కువమందే మొరాకన్‌లు (3250).

షాంబే ప్రయత్నాలు

కటాంగా అధ్యక్షుడు షాంబే త్వరలో లియొపాల్డువిలికి ఒక ప్రతినిధి వర్గాన్ని పంపి అక్కడి రాజకీయపార్టీలన్నింటికీ కాంగోఫెడరేషన్ ఏర్పాటు ఆవశ్యకతను గురించి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తాడట. గతరాత్రి షాంబే కాంగో సైనికుల్ని రెచ్చగొడుతూ ఒకప్రకటన చేశాడు. లుముంబాప్రభుత్వాన్ని కూలద్రోస్తేనే కాంగోలో శాంతి ఏర్పడుతుందని షాంబే ఆ ప్రకటనలో పేర్కొన్నాడు.

నిన్న ఎలిజబెత్‌విలీలో షాంబేధోరణికి అనుకూలురైన వారందరి సమావేశం జరిగింది. కసై రాష్ట్రం నుండి అబాకో పార్టీ నుండి ప్రతినిధులు వచ్చారు. వీరంతా సమావేశం ముగించిన తరువాత షాంబే తనప్రకటనను బెల్జియం ప్రతినిధి ద్వారా పత్రికలవారికి అందజేశాడు,

నిన్నటే కటాంగాలో ఒక బ్రాడ్‌కాస్టు యంత్రం పనిచేయడం ప్రారంభించింది కూడా.

ఫ్యాక్టరీలో దూలాలు మీదపడి ఇద్దరిమృతి

మరో 28 మందికి గాయాలు

వారణాసి, ఆగస్టు 23

ఇక్కడికి 25 మైళ్ల దూరానగల ఖాదోహివద్దగల కార్పెట్ ఫ్యాక్టరీలో ఇనుపదూలాలు పనిచేస్తున్న కార్మికులపై పడగా యిద్దరు కార్మికులు చనిపోవడం, 28 గురు గాయపడటం అందులో ముగ్గురు తీవ్రంగా జరిగింది

కార్మికులు ఫ్యాక్టరీలో దూలాల్ని మోస్తుండగా అకస్మాత్తుగా కార్మికులపై కొన్ని దూలాలు పడినవి. ఒకడు అక్కడికక్కడే చనిపోయాడు మరొకడుఆసుపత్రిలో చనిపోయాడు తీవ్రంగా గాయపడినవారిని ఆసుపత్రిలో చేర్చారు.

హైద్రాబాదులో సబ్ - ట్రెజరీల పని

హాయిదరాబాదుస్టేట్ బ్యాంకుకు హస్తగతం

హైద్రాబాద్, ఆగస్టు 23

ఆగస్టు 27 నుంచి హైద్రాబాదు తూర్పు సబ్ - ట్రెజరీలోని ప్రభుత్వ పనిని సుల్తాన్ బజారులోని హైదరాబాదు స్టేట్ బ్యాంకు శాఖ, అలాగే హైద్రాబాదువడమర సబ్-ట్రెజరీలో పనిని పత్థర్‌గట్టిలోని హైదరాబాద్ స్టేట్ బ్యాంకుశాఖలు చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదుస్టేట్ బ్యాంకుకు అధికారం ఇచ్చింది. బ్యాంకింగ్ సబ్ - ట్రెజరీగా పని చేస్తున్న హైద్రాబాద్ స్టేట్ బ్యాంకు ఇతర శాఖల మాదిరే యీ రెండు శాఖలు ప్రభుత్వసబ్ - ట్రెజరీవ్యవహారాలను నిర్వర్తిస్తాయి. హైద్రాబాద్ ట్రెజరీ రూల్సు 1 వ. భాగంలోని 6 వ పార్టులో నిర్వచించిన పూర్తి పర్యాట్ల ప్రకారమే, హైద్రాబాదు తూర్పు, హైద్రాబాద్ పడమరలలోని, సబ్ - ట్రెజరీలలోచేపడుతున్నమార్పులన్నిటిని బ్యాంకుశాఖలు స్వీకరిస్తాయి.

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కె. వి. ఎల్. నరసింహం ఆగస్టు 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు లా కళాశాల (ఉదయం సెషన్) విద్యార్థి సంఘానికి స్నాతకోపన్యాసమిస్తారు.

పంజాబ్‌లో వరదలు

ఆస్తికి, పంటలకు విపరీతమైన నష్టం

చండీఘర్, ఆగస్టు 23

ఇటీవల ఎడతెగనివర్షాలవలన ఆస్తికి, పంటకు చాల నష్టం కలిగినట్లు రాష్ట్రంలోని వివిధప్రాంతాలనుండి వార్తలు వస్తున్నవి

వందలాది పూరిండ్లు కూలిపోయినవి. హిస్సార్, పాటియాలా డిప్యూటీ కమీషనర్లు బాధితులకు సహాయంచేసేందుకు గ్రాంటులకై రాష్ట్రప్రభుత్వాన్ని అర్థించారు

తంబ్రీనదికట్ట తెగిపోవడంవలన 26 గ్రామాలకు నష్టంకలిగింది.

పంజాబ్ వ్యవసాయమంత్రి సర్దార్ గైన్‌సింగ్ రేరేవాలా పాయల్లో సబ్ డివిజన్‌లో 23 గ్రామాలకుతీవ్రనష్టం కలిగిందన్నారు. బీదప్రజల ఇండ్లన్నీ కూలిపోయినవి పశువులవలన తాను మారుమూల గ్రామాలకు వెళ్ళలేకపోయానన్నారు

విమాన ప్రమాదంలో 27 గురి దుర్మరణం

కైరో, ఆగస్టు 23

గత బుధవారం కైరోనుండి మాస్కో వెడుతూ మాస్కో సమీపంలో నిప్పంటుకొని ప్రమాదానికి గురయిన విమానంలోని 27 గురు ప్రయాణీకులు చనిపోయారని కైరో పత్రికలు నేడు ప్రకటించినవి.

చనిపోయినవారిలో ఉగండా జాతీయ నాయకుడు జాన్ కాలే, యేమేన్ ఉపమంత్రి అల్కాడి ఎలిమరీ, యేమేన్ ప్రతినిధివర్గంసభ్యులు నల్గురు, పెకింగ్‌లోని కొత్తఅర్జెంటీనా రాయబారి ముస్తఫా ఫరూకీ ఆయన భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

వ్యవసాయోత్పత్తి ధరల నిర్ణయం

ప్రభుత్వానికి సలహాలిచ్చేందుకు ఒక అధికార కమిటీ, ఒక కిసాన్ కమిటీ నియమించ

ప్రభుత్వసంకల్పం: శ్రీ పాటిల్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోకసభలో శ్రీ రామకృష్ణగుప్త ప్రశ్నకు జవాబిస్తూ ధరల నిర్ణయం, వ్యవసాయ ఉత్పత్తి తదితర అంశాలపై ప్రభుత్వానికి సలహాఇచ్చేందుకు ఒక అధికార కమిటీని ఒక అనధికార కిసాన్ కమిటీని నియమించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదన్నారు-

వ్యవసాయవస్తువుల సలహా సంఘం అనబడే అధికార సంఘం కేవలంధరల విధానంపై ప్రభుత్వానికి సలహాఇవ్వడమేగాక వ్యవసాయోత్పత్తి కార్యక్రమానికి సంబంధించిన అన్ని అంశాలపైనా సలహా యిస్తుంది- అందులో ఆహార, వ్యవసాయశాఖ ప్రతినిధులు, ప్లానింగ్ కమీషను, రిజర్వుబ్యాంకు ప్రతినిధులు ఉంటారు- ఈ అంశాన్నంతటినీ పరిశీలిస్తున్నామనీ, యింకా నిర్ణయాన్ని గయికొనవలసి ఉందనీ ఆయనన్నారు-

సప్లిమెంటరీ ప్రశ్నలకు జవాబిస్తూ అధికార కమిటీ టారిఫ్ కమీషన్ వలె శాశ్వత బోర్డుగా ఉంటుందన్నారు. కిసాన్ కమిటీలో రాష్ట్రాల ప్రతినిధులు ఆర్థికవేత్తలు ఉంటారన్నారు. మొదటి కమిటీ నిరంతరం సమావేశం కావలసి ఉంటుంది గనుక అందులో అనధికార సభ్యుల్ని చేర్చుకోడానికి వీలవదన్నారు.

ఈ కమిటీల నిర్మాణం విషయమై ఆహారశాఖకూ, ప్లానింగ్ కమీషన్‌కూ మధ్య విభేదాలున్నవా అని ప్రశ్నించగా యిద్దరు వ్యక్తులమధ్యనే విభేదాలుంటాయని శ్రీ పాటిల్ అన్నారు.

కిసాన్ కమిటీలో రైతులే మెజార్టీలో ఉండేటట్లు శ్రద్ధ వహిస్తారా? అని ఆచార్య ఎన్. జి. రంగా ప్రశ్నించగా రైతుల పూర్ణ విశ్వాసం పొందనిదే వ్యవసాయోత్పత్తి అధికం కాదనేది ఎప్పుడూ తన అభిప్రాయమన్నారు. ఆ సంఘంలో అధికారులు ఎక్కువమంది ఉండకుండా చూడటమే తన లక్ష్యమన్నారు.

విద్యార్థులసమ్మె విరమణ

హైద్రాబాదు, ఆగస్టు 23

పి. డబ్ల్యు. డి. శాఖవారు తమ కోర్కును పరిగణించాలని కోరుతూ సర్వేయర్ కోర్సు విద్యార్థులు చేసిన సమ్మె నేడు విరమింపబడినది. తమ కోరికల గురించి వెంటనే తగుచర్య గైకొనబడునని విద్యాశాఖ కార్యదర్శి హామీ యిచ్చినపిదట ఈ సమ్మె విరమింపబడినదని సర్వేయర్స్ సంయుక్త సంఘ అధ్యక్షుడు శ్రీ గులాంరెహాని తెలిపారు.

తాబట్టినకుందేటికిమూడేకాళ్లను

ధోరణిలో ఐక్యసంఘటన వారి ప్రవర్తన

మద్రాసువెళ్లే తుది నిముషం వరకు సామరస్యానికై కామరాజ్ ప్రయత్నించిన వైనం

ఎన్నికల కమిటి నిర్మాణంలో ఇక పోటీ అనివార్యం

హైద్రాబాద్, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లోని భిన్నవర్గాలమధ్య సమన్వయాన్ని సాధించుటకు మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

శ్రీ కామరాజ్ నేడు మద్రాస్ వెళ్ళిపోయారు.

తాము జరిపిన సంప్రదింపులవైనాన్నిగాని తమ కృషినివరాలగాని తెలుపుటకు మద్రాస్ ముఖ్యమంత్రి నిరాకరించారు.

నిన్న ఇక్కడికివచ్చిన కామరాజ్ ఎ. పి. సి. సి. లోని రెండు వర్గాల ప్రతినిధులతోను, నాయకులతోను నిన్ననే తొలిసంప్రదింపుల పూర్తిచేశారు.

ఈసంప్రదింపుల్లో పాల్గొన్న ఒక ప్రముఖ నాయకుని కథనాన్ని అనుసరించి శ్రీ కామరాజ్ పి సి సి.ఎన్నికల కమిటీ నిర్మాణంలో రాజీని సాధించడానికి మాత్రమేతమకృషి పరిమితమై ఉండగలదని తెలిపారు. ఈ కమిటీ నిర్మాణంపై అంగీకారం కుదిరితే ఉభయపక్షాలమధ్య ఇతర విషయాలలో ఎక్కువ సామరస్యం సాధ్యముకాగలదని అందుకు మార్గం ఏర్పడగలదని అన్నారు. రానున్న జనరల్ ఎన్నికలదృష్ట్యా కాంగ్రెస్ వర్గాలలో ఐక్యత సంఘటితత్వం పరిపోషింపబడాల్సిన ఆవశ్యకతను కామరాజ్ నొక్కివక్కాణించారని తెలుస్తున్నది.

ఎ.పి.సి.సి లోని వ్యతిరేక వర్గమగు ఐక్యసంఘటన పి. సి. సి. అధ్యక్షులు రాజీనామా ఇవ్వాలని, ప్రస్తుత మంత్రి వర్గం పునర్ నిర్మింపబడాలని చేసిన డిమాండ్లను కామరాజ్ ఖండించారని ఈ కోర్కెల విరమించుకోవలసినదిగా సలహా ఇచ్చారని తెలుస్తున్నది. పి సి సి. ప్రస్తుతాధ్యక్షుని రాజీనామాను తాము కోరడం లేదని అధ్యక్ష స్థానంలో మార్పు నే వాంఛిస్తున్నామని ఐక్య సంఘటన వారు కామరాజ్‌కు తెలిపారట అధ్యక్ష పదవిలో మార్పు సంస్థలో ఐక్యతా సాధనకు దోహదకారికాదని ఇది రాజీకి ప్రాతిపదిక కాజాలదని ఈ ప్రతిపాదనకే అంగీకరించిన సామరస్య సాధనా కృషికి భంగం వాటిల్లగలదని స్పష్టంచేశారు. కామరాజ్ పి. సి. సి ఎన్నికల కమిటి నిర్మాణ వ్యవహారం మాత్రమే చర్చింపబడాలని సుహృద్భావాన్ని కనబరచిన సత్ఫలితాల సాధింపవచ్చునని వ్యతిరేక పక్షంవారు అనుసరిస్తున్న విధానం తప్పుగా ఉన్నదని శ్రీ నాడార్ స్పష్టం చేశారని తెలుస్తున్నది.

పి.సి.సి లోని రెండు వర్గాలకు ప్రాతినిధ్యం వహించే పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, ఆర్థికమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డిగారలను ఒక పరిష్కారాన్ని సాధియంటకై ప్రయత్నించవలసినదిగా నేటి ఉదయం కామరాజ్ కోరారు. తొలుత ఐక్య సంఘటన వారు 12 మంది సభ్యులుగల ఒక ప్రతినిధి వర్గాన్ని కామరాజ్‌తో సంప్రదించుటకు నియమించి ఉండిరి. కాని పన్నెండు మందిగల రాయబార వర్గం అవసరం లేదని ఒక ప్రతినిధితో మాట్లాడుట చాలునని శ్రీ కామరాజ్ చెప్పగా అన్ని సందర్భాలలో శ్రీ బ్రహ్మానందరెడ్డిగారే ఐక్యసంఘటనకు ప్రాతినిధ్యం వహించారు ఒక గంటసేపు ఈ ఉభయులు సంప్రదింపుల జరిపి తమకృషి ఫలించలేదని కామరాజ్‌కు తెలిపారు. తాము మద్రాస్‌కు ప్రయాణమయ్యే వరకు ఇరు వర్గాలలో సామరస్యాన్ని సాధించుటకు కామరాజ్ కృషిచేస్తూనే ఉన్నారు. విమానాశ్రయంలోని వి. ఐ పి గదిలోగూడా కామరాజ్ ముఖ్యమంత్రి సంజీవయ్య అల్లూరి సత్యనారాయణరాజు బ్రహ్మానంద రెడ్డిగారలతో సంప్రదించారు.

302 మంది సభ్యులుగల ఎ.పి.సి.సి. లో ఐక్యసంఘటన తమకు మెజార్టీ కలదని క్లెయిమ్ చేస్తున్నది ప్రదేశ్ ఎన్నికల కమిటి తొమ్మిదిస్థానాలలో తమకు 6 లభించాలని కోరుతున్నది. ఎ.పి.సి.సి నియమావళిననుసరించి పి సి సి. అధ్యక్షులు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు దీనిఎక్స్‌అఫీషియో సభ్యులు.

పి.సి.సి లోని అధికారపక్షం తమకే మెజార్టీకలదని ఈమధ్య జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గంలోని ఓటింగ్ ప్రదేశ్ కాంగ్రెస్ వాస్తవ పరిస్థితిని స్పష్టంచేయబోదని వాదిస్తున్నది.

నేటి ఉదయం జరిగిన సంప్రదింపులలో మంత్రివర్గ పక్షం ప్రదేశ్ ఎన్నికల కమిటీలోని తొమ్మిది ఎన్నికస్థానాలలో మూడు రెండవ గ్రూపుకు ఇవ్వడానికి మరొక స్థానం ఒక తటస్థునికి ఇచ్చుటకు సిద్ధపడినది. శ్రీ కామరాజ్ ఈ సూచన చాలా బాగున్నదని హర్షించినటుల తెలుస్తున్నది. రెండవ గ్రూపుకు ప్రాతినిధ్యంవహించిన శ్రీ బ్రహ్మానందరెడ్డి పై సూచనను అంగీకరించక పి. సి. సి.లో తమ గ్రూపుకు అధికబలం ఉన్నదని కావున ఆరుస్థానాలు ఎన్నికల కమిటీలో కావాలని కోరారు.

రెండు వర్గాలమధ్య రాజీ సాధ్యం కాలేదు కావున ఇక ఎన్నికల కమిటి నిర్మాణంలో పోటీ అనివార్యమని స్పష్టపడుతున్నది. ఈ కమిటీ ఎన్నిక ఆగస్టు 28న జరుగుతుంది పి. సి సి అధ్యక్షులు అస్వస్థతగా ఉన్నందున ఈ సంప్రదింపులలో వారు పాల్గొనలేదు శ్రీ కామరాజ్ వారి గృహానికివెళ్ళి కలసి మాట్లాడినారు.

రాజకీయాల నుండి ఏ. సి. సుబ్బారెడ్డి నిష్క్రమణ

అధికార పక్షానికి 120 కన్న యెక్కువ వోట్లున్నవే!

హైద్రాబాద్, ఆగస్టు 23

ఐక్యసంఘటన పక్షాన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ప్రదేశ్ కాంగ్రెస్‌లో తమకే అధిక సంఖ్యకలదనీ, అన్ని సీట్లు తమకే రాగలవనీ శ్రీ ఏ సి సుబ్బారెడ్డి చెప్పుకున్నారు. అధికార పక్షానికే యెక్కువ బలము కలదన్న వార్తను ఒక పత్రికా ప్రతినిధి శ్రీ సుబ్బారెడ్డి దృష్టికి తీసికొనిరాగా, అధికార పక్షానికి 120 కన్న యెక్కువ వోట్లు ప్రదేశ్ కాంగ్రెస్‌లో లభించినవో (28వ తేది నాటి ఎన్నికల సంఘమును యెన్నుకొను సమావేశములో) తాము రాజకీయాలనుండి నిష్క్రమించగలమని శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి శపథము చేసినారు.

మండల కార్యదర్శులు వెంటరాగా అఖిలభారత జనసంఘం అధ్యక్షుడు శ్రీ పీతాంబర్‌దాస్, ఎం.ఎల్.సి (ఉత్తరప్రదేశ్) నేడు (ఆగస్టు 24 న) ఉదయం 7-20 గంటలకుగ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ నాంపల్లి నుండి స్టేషన్‌లో దిగనున్నారు. శ్రీ దాస్‌కు స్టేషన్‌లో ఆహ్వాన సంఘం స్వాగతమివ్వగలదు.

ఒరిస్సా వరదలకు 23 గురి మృతి

2,000 కుటుంబాలకు నిరాశ్రయత, సుమారు 1000 ఇండ్లకు తీవ్రనష్టం

భువనేశ్వర్, ఆగస్టు 23

ఒరిస్సాలో విపరీతమైన వరదల వలన 23 గురు చనిపోయినారని వివిధ జిల్లాలనుండి అధికార వర్గాలకు చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

సుమారు వెయ్యి ఇండ్లు తీవ్రంగా నష్టపడినవి. 2 వేల కుటుంబాలకు పైగా నిరాశ్రయతకు లోనయినవి.

రాకపోక సౌకర్యాలు సక్రమంగా లేనందున సరియైన సమాచారం చేరడంలేదు. గవర్నర్ శ్రీ సుక్తాంకర్ రాష్ట్రంలోని చాల ప్రాంతంలో వరదలు విపరీతంగా ఉన్నవనీ, చాల మంది ప్రజలు యిండ్లు విడిచిపోతున్నారనీ పేర్కొన్నారు.

సంబల్పూర్ జిల్లాలో 14 గురు చనిపోయినట్లు జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. 2 వేల కుటుంబాలకు నిరాశ్రయత కలిగినదని ఆయన విలేఖరులకు చెప్పారు.

రాష్ట్రపతి విచారం

ఈ వరదలపట్ల తన తీవ్రసానుభూతిని తెలియజేస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ గవర్నర్‌కు ఒక సందేశాన్ని పంపారు. బాధిత ప్రజలకు తన సానుభూతిని తెలిపారు.

కటక్ జిల్లాలోని భాజాపూర్ సబ్ డివిజన్‌లో 800 గ్రామాలు వరదల వలన తీవ్రనష్టానికి గురియైనవని ఒరిస్సా ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొన్నది. ఈ ప్రాంతంలో 90 శాతం యిండ్లు కూలిపోయినవట అక్కడ అంటువ్యాధులు వ్యాపించకుండా నిరోధించడానికై వైద్యుల్ని పంపించారు.

కియోంజర్ జిల్లా గుండాపోతున్న తరఫునది నీటిమట్టం 1927 తరువాత మరెన్నడూ లేనంతపెచ్చు స్థాయికి వచ్చింది. ఫాకిర్ పూర్ గ్రామంలోని అనేక కుటుంబాలు మరో గ్రామానికి తరలిపోయినవి.

నిజాంకుమారుల రిట్ పిటీషన్లకొట్టివేత

హైద్రాబాద్, ఆగస్టు 23

ఖర్చు పన్నునుండి మినహాయింపును కోరుతూ నిజాం ఇద్దరు కుమారులు మరియు ఆతని సోదరులు పెట్టుకున్న రిట్ పిటీషన్ల ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బానిరెడ్డి కొట్టివేశారు.

విద్యా సముపార్జన విజ్ఞానం కొరకే

ఈ సత్యాన్ని విద్యార్థులు గ్రహించాలని శ్రీ జయప్రకాశ్ హితవు

హైద్రాబాద్, ఆగస్టు 23

"ఇచట డిగ్రీలు యివ్వబడవు, ఉద్యోగంకొరకుపెద్ద పాస్‌పోర్టు కాదు" అన్న బోర్డుకలిగినవిశ్వవిద్యాలయాన్ని స్థాపించాలన్న ఆకాంక్ష తనకుండెనని నేడిచట సర్వోదయనాయకుడు శ్రీజయప్రకాశ్ నారాయణ అన్నారు.

నిజాంకళాశాల మైదానంలోఅధిక సంఖ్యంలో సమావేశమైన విద్యార్థుల సభలో ఆయన మాట్లాడుతూ, విద్య కొరకే విద్యగడించేరోజు భారతదేశానికి శుభదినం కాగలదన్నారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:- "దేశములో ఉన్న అవిద్యనుచూసి నేను చకితుణ్ణవుతున్నాను. నాకు బి ఏ; ఎం.ఏ. విద్యార్థుల పరీక్షపత్రాలు చూచే అవకాశం దొరికినది. వారినిమాధానాలు చూసిన తర్వాత, బహుశా నేటి గ్రాడ్యుయేట్ల కంటే మాకాలపు మెట్రిక్యులేట్లు మేలన్నదాంట్లో అసత్యమేమీ లేదు. ఇప్పుడు దేశం స్వతంత్రమైనది కాబట్టి పరిస్థితి ఇందుకు భిన్నంగా వుండవలసి వుంది" అని అన్నారు.

ప్రభుత్వ శాఖలకు, పెద్ద పెద్ద వ్యాపార సంస్థలకు ఉద్యోగులతయారుచేసే కర్మాగారాలు నేటి యూనివర్సిటీలు, కాలేజీలు వ్యవహరించడం చాలా విచారకరమన్నారు ఆయన.

విద్యకొరకే విద్యార్జన జరిగినరోజు విద్యా ప్రమాణాలలో యెట్టి హీనస్థితి ఉండబోదనీ. ఇట్టి హీనస్థితికి అధిక బాధ్యతవిద్యార్థులు వహించినవారే పూర్తిగా బాధ్యులు కారని ఆయనన్నారు.

దేశ పునర్నిర్మాణ బాధ్యతవహించుటకు నేడు దేశంలో శాస్త్రజ్ఞులు, ఇంజినీయర్లు ఇంకా రాజనీతిజ్ఞత, మానవ శాస్త్రములో శిక్షణ పొందినవారు కావాలన్నారు. నేడు దేశంలో ఒనగబడుచున్న విద్య శుద్ధ దండుగన్నారు. విద్యార్థులు తమ అమూల్య కాలాన్ని అధ్యయనానికే వినియోగించాలనీ కళాశాలల్లోని గ్రంథాలయాలను పూర్తిగా వినియోగించుకొని అవసరమవుతే యెట్టి బాధ్యతనైనా నిర్వహించుటకు తగు సామర్థ్యం కలిగి వుండాలన్నారు.

దేశంలో నేడు పరిస్థితులు యెలా వుండాలో అలా లేవన్నది నిర్వివాదాంశమని, ఇందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు వ్యవసాయ కూలీలు అందరు బాధ్యు

(వివర పేజీ చూడుడు.)

కాంగ్రెస్ వర్గాలలో రాజీకి ఉపముఖ్యమంత్రి ప్రయత్నం

హైద్రాబాద్, ఆగస్టు 23

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు చెందిన ఎ.పి.సి.సి. డెలిగేట్ల ప్రత్యేక సమావేశం ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి ఇంట శ్రీ సదన్‌లో జరిగినది.

దీనికి శ్రీయుతులు ముఖ్యమంత్రి సంజీవయ్య అల్లూరి సత్యనారాయణ రాజు, కొండాలక్ష్మణ్ బాపూజి పి.వి. జి. రాజు, వి. వి. రాజు, జె వి నరసింగరావు, డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి హాజరయినారు శ్రీ రంగారెడ్డిగారు సమావేశాన్ని తాము ఏర్పరచడంలో గల ఉద్దేశం కాంగ్రెస్‌లోని అన్ని వర్గాలమధ్య ఐక్యతను సాధించవలసిన ఆవశ్యకతను వివరించారు. ఈ సమావేశంలో మరికొందరు ప్రసంగించారు. మొత్తం మూడు గంటలసేపు కార్యక్రమం కొనసాగింది.

EVEREST

బట్టల మిల్లులకు శక్తి

మిల్లులు నడిచేందుకూ, హెచ్చవుతోన్న బట్టల మిల్లుల అవసరాలకు సరిపడేందుకూ విశ్వాసనీయమైన శక్తి మూలము.

జ్యోతి వారు మిల్లులలోని ప్రతియొక్క మిషిను ప్రత్యేక అవసరాలకు సరిపోయే టట్లు టెక్స్‌టైల్ మోటర్లను నిర్మిస్తున్నారు.

జ్యోతి టెక్స్‌టైల్ మోటర్ల ప్రత్యేకతలు:
• మిషిన్‌యొక్క పనికి సరిపోయే టార్క్-స్పీడ్ ప్రత్యేకతలు • గట్టి, సుదృఢమైన నిర్మాణం • సంపూర్ణంగా కప్పివేయు ఫ్రేము • చైతన్య రోటరు • లియరింగుల కొరకు ప్రత్యేకమైన "డ్రిప్-స్పీడ్" ఏర్పాటు



జ్యోతి కాలర్-ఎమాగ్ లిమిటెడ్
బరోడా-3
బ్రాంచి ఆఫీసు:- మెసర్స్ జ్యోతి లిమిటెడ్, 69-E. రాష్ట్రపతిరోడ్, కింగ్స్‌వే, సికింద్రాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు:-
మెసర్స్:- ఇండియన్ కమర్షియల్ కంపెనీ, ప్రయివేట్ లిమిటెడ్, కర్బలా మైదాన్, మహాత్మా గాంధి రోడ్, సికింద్రాబాద్ (ఆ. ప్ర)

గుంటూరు జిల్లాలో రోడ్డు రవాణా జాతీయీకరణ

సెప్టెంబరు 3, 5, 6 తేదీల్లో అభ్యంతరాల పరిశీలన

హైదరాబాదు, ఆగస్టు 23

1959 వ సంవత్సరపు మోటారు వాహనాల చట్టం 68-సి సెక్షను క్రింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషను చీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిచే, 1960 మే 26 వ తేదీ ఆంధ్రప్రదేశ్ గెజెటు 2 వ భాగంలో 859-866 వ పేజీలలో ప్రచురింపబడినట్టి గుంటూరుజిల్లా రోడ్డురవాణా సర్వీసు పథకాల విషయంలో దాఖలు చేయబడిన అభ్యంతరపు పిటిషన్‌లలో పేర్కొనబడిన అభ్యంతరాలనుగూర్చి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖా మంత్రి, హైదరాబాదు సచివాలయ భవనంలోని కమిటీ హాలులో, 1960 సెప్టెంబరు 3,5 6వ తేదీలలో సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విచారణ జరుపగలరని, యీ పిటిషన్‌లను నిర్ణీత గడువులోగా దాఖలు చేసిన వారందరి సమాచారార్థమై తెలియజేయబడుతున్నది. ఈ తేదీలలో పిటిషనుదార్లు స్వయముగానీ లేదా వారి అధికారిక ప్రతినిధిగాని విచారణ సమయములో హాజరై తాము వ్యక్తిగతంగా చెప్పదలచుకున్న అంశాలను వివరించవచ్చునీ, ఆ విధంగా యీ విషయంలో తమ అభిప్రాయాలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వబడుతుందని తెలుపుతూ పిటిషనుదార్లకందరికీ రిజిస్టరు టపాలో నోటీసులు పంపబడ్డాయి. ఒకవేళ పిటిషనుదార్లుగానీ, వారి ప్రతినిధులుగాని విచారణ సమయములో హాజరు కానట్లయితే, లిఖిత పూర్వకంగా వారు ఇదివరకే తెలుపుకున్న అంశాలుతప్ప వ్యక్తిగతంగా చెప్పుకోవడానికి విషయాలేమీలేవని భావింపబడి, అనంతరచర్యలు గైకొనబడగలదనికూడా స్పష్టం చేయబడుతున్నది పిటిషనుదార్లవాదనలు వినదానికై గడువువాయిదానుకోరుతూ వచ్చు అభ్యర్థనల్లు ఎట్టి పరిస్థితిలోనూ పరిశీలింపబడవు.

మంచినీటి సరఫరా సలహాబోర్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ఏర్పాటు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంచి నీటి సరఫరాసలహాబోర్డును నెలకొల్పడానికి నిశ్చయించింది. పారిశుద్ధ్య ప్రజారోగ్య విధానాలను గురించి ప్రభుత్వానికి సలహాఇవ్వడానికి మహారాష్ట్రప్రభుత్వం ఒకబోర్డునుఏర్పాటు చేసింది. రాష్ట్రప్రభుత్వాలు గ్రాంట్లుగాని, ఋణాలుగాని మంజూరు చేసే స్థానికసంస్థల మంచినీటి సరఫరా, మురుగు నీటి పారుదల పథకాలన్నీ ఆబోర్డుకు నివేదించబడుతాయి.

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ లోకసభలో శ్రీయుతులు రామకృష్ణ గుప్తా ఎ.ఎం. తరీఫ్, సర్దార్ ఇక్బాల్ సింగ్, శ్రీ మధు సూదనరావుల ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో పైనమాచారాన్ని తెలియజేశారు.

అయూబ్‌తో కాశ్మీర్ సమస్యపై నెహ్రూ చర్చలు

ఝరీలో ఇరువురూ సమావేశమౌతారట

కరాచీ, ఆగస్టు 23

భారతప్రధాని శ్రీ నెహ్రూ పాకిస్థాన్ పర్యటనకు వచ్చే సందర్భంలో ఝరీ చేసిన కేంద్రంలో పాకిస్థాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్‌తో కాశ్మీర్ సమస్య తదితర సమస్యలు కూడా చర్చించగలరని తెలుస్తున్నది.

కాల్వనీటి ఒప్పందంపై సంతకాలు చేయడానికి సెప్టెంబరు 19 న నెహ్రూ కరాచీ వచ్చి అయూబ్ ఖాన్‌తోపాటు ఝరీకి వెళ్తారు. కరాచీలో ఒకరోజు ఉండి ఝరీ వెళ్లి రెండురోజులున్న పిమ్మట శ్రీ నెహ్రూ లాహోర్ మీదుగా ఢిల్లీ వెళ్తారు.

పొగాకు ఎగుమతిదార్లకు సహాయకారిగా పథకం

లోకసభలో డిప్యూటీమంత్రి శ్రీ సతీ చంద్ర వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

పొగాకు ఎగుమతిదార్లకు సహాయకారిగా ఉండేట్లు భారత ప్రభుత్వము ఒక పథకాన్ని తయారుచేసిందనికేంద్ర పరిశ్రమల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సతీశ్ చంద్ర లోకసభలో నిన్న తెలిపారు.

శార్వరి సం॥ శ్రావణ మాసం విదియ సా 4-44 వరకు ఉ 6-41 వ వ 2-14 మొ॥ 9-55 వరకు (శాలివాహన శకము: 2-8-1882. 19.0 ఆగస్టు 24 బుధవారము

"అరయుటం బ్రజ్ఞ వర్ధింపగ నరియేటం గ్రమ ప్రవృద్ధ వౌనటులుగా నరపతి కిం గొనగవచ్చు వైరపుల్ం జెలంగంజాల నెరయు ధనంబుల్."

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 3280

1960 ఆగస్టు 24

బుధవారము

ప్రపంచ రాజ్యాలు-నిరాయుధీకరణ

ఐక్యరాజ్య సమితి నిరాయుధీకరణ సంఘము గత వారము గావించిన నిర్ణయము గమనించదగియున్నది. మూడు రోజుల చర్చల తరువాత యీ సంఘము ఆరు రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానమును యేకగ్రీవముగా ఆమోదించుటకు నిర్ణయించినది. పైకి యెన్ని శాంతి వచనాలు చెప్పినప్పటికిని ప్రస్తుతము అగ్రరాజ్యాలమధ్య ఆయుధాల బలమును పెంచుకొని, ఒకరిని మరొకరు మించుటకు ప్రయత్నించు పోటీ దినదినము అతిశయించుచున్న దేకానితగ్గుటలేదు; అంతర్జాతీయ రాజకీయ రంగములో ఉద్రిక్తత, సంఘర్షణ పెరుగుచున్నవేకాని తరుగుట లేదు; సరికొత్త మారణాయుధముల సంఖ్య అభివృద్ధిజెందుచున్న దేగాని సన్నగిల్లుటలేదు. ఈ పరిస్థితి మిక్కిలి ఆందోళన జనకముగానున్నది. నిజానికి కొంతకాలముక్రింద ఆశాజనకముగా కనుపించిన పరిస్థితి యీనాడు మిక్కిలి నిరాశాజనకముగానున్నది. గడచిన కొన్ని నెలలలో జరిగిన సంఘర్షణలు ప్రపంచశాంతికి అనుగుణముగా లేవని నిస్సందేహముగా చెప్పవచ్చును. ప్రచ్ఛన్న యుద్ధపు కారుమేఘములు ప్రపంచమంతటను వ్యాపించుచున్నవి.

ఈ పరిస్థితిలో ఐక్యరాజ్య సమితి నిరాయుధీకరణ తీర్మానము విశాలమైన యెడారిలో ఒక చిన్న పచ్చికపట్టు వలె శాంతిప్రియులకు సంతోషముకలిగించుచున్నది. ఈ తీర్మానమును భారతదేశము ప్రతిపాదించగా బర్మా అరబ్ రిపబ్లిక్ స్వీడన్, యుగోస్లావియా, మెక్సికో, ఈక్విడార్ దేశాలు బలపరచినవి. అసలు తీర్మానములో స్వల్పమైన మార్పులురూడ చేయబడినవి. ఆ మార్పుల ఫలితముగా నిరాయుధీకరణ సమస్యనుగూర్చి భిన్న దృక్పథాలుగల రాజ్యాల అభిప్రాయభేదాలు సమన్వయపరచుట జరిగినది. తత్ఫలితముగా రష్యా, అమెరికా ప్రతినిధులు ఉపయులు యీ తీర్మానమును హర్షించుచు ప్రసంగించినారు. అమెరికా ప్రతినిధి మాట్లాడుచు సాధ్యమైనంత త్వరగా యీ సమస్యపైన సంప్రదింపులను పునఃప్రారంభించుట సాధ్యము కాగలదని ఆశించుచున్నామని తెలిపినారు. రాబోవు సమావేశములో ఐక్యరాజ్యసమితి యీ సమస్యను గూర్చి ఆలోచించవలెనని యీ తీర్మానము ప్రతిపాదించుట సమంజసముగానున్నదని రష్యా ప్రతినిధి తన ఉపన్యాసములో చెప్పినారు ఈవిధముగా యీ ఆరు రాజ్యాలు తమ కర్తవ్యమును ప్రశంసనీయముగా నెరవేర్చి ప్రపంచ శాంతికి దోహదము గావించినవి.

నిరాయుధీకరణను గూర్చి తిరిగి సంప్రదింపులు జరుగవలెనని యీ తీర్మానము ఉద్ఘాటించుచున్నది. కాని యే వేదికమీద యీ సంప్రదింపులు జరుగవలెనో యీ తీర్మానము స్పష్టీకరించలేదు. ప్రస్తుత పరిస్థితులలో యీ స్పష్టీకరణ కొన్ని క్లిష్ట సమస్యలకు కారణభూతము కాగల ప్రమాదముఉన్నందువలన యీ విషయమై తీర్మానములో ప్రస్తావించుట జరుగలేదు. అందువలన ఉభయ పక్షాలు తీర్మానమును ఆమోదించుట జరిగినది. తీర్మానమును ప్రతిపాదించుచు భారత ప్రతినిధి శ్రీ ఝా చాల మంచి ప్రసంగము గావించియున్నారు ఇంతకుపూర్వము జరిగిన చర్చలలోను, సంప్రదింపులలోను తగిన విజయము సాధించకపోవుటకు బాధ్యత యెవరిదను ప్రశ్న యిప్పుడు అనవసరమనియు, భవిష్యత్తులో యీ విషయమై జరుగవలసిన కార్యక్రమమును గూర్చి మాత్రమే ఆలోచించుట జరుగవలెననియు భారతప్రభుత్వ ప్రతినిధి ఉద్ఘాటించినారు. గత కాలపు సంఘటనల బాధ్యతలను, తప్పొప్పులను విచారించుట వలన సాధించదగిన ప్రయోజనము యేమి యును లేకపోగా ఉద్రేకాలు పెరిగి, పట్టుదలలు, పౌరుషాలు అతిశయించగల ప్రమాదము గోచరించుచున్నది. ఈ తీర్మానము నిర్దుష్టమైనదనికాని, సంపూర్ణమైనదనికాని చెప్పుటకు వీలులేదు స్వయముగా తీర్మానమును ప్రతిపాదించిన శ్రీ ఝా యీ సత్యమును అంగీకరించియున్నారు. ప్రస్తుత పరిస్థితిలో యీ తీర్మానముకన్న మార్గాంతరము యేమియును లేదని శ్రీ ఝా తెలిపిన మాటలు యుక్తియుక్తముగా నున్నవి. కాని తీర్మానము ఆమోదించిన తరువాత యీ విషయమై అగ్రరాజ్యాలు భిన్నమైన వ్యాఖ్యానాలు గావించుట ఒక అపప్రతిగా కనుపించుచున్నది. అగ్రరాజ్యాలలో హృదయ పరివర్తన రావలసియున్నది. ఈ హృదయ పరివర్తనమీదనే ప్రపంచ శాంతి ఆధారపడియున్నది.

సాంకేతిక విద్యా బోధనకు సీనియర్ ఫెలోషిప్పులు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

సాంకేతిక విద్యాబోధనలో తర్ఫీదు ఇచ్చేందుకుగాను ప్రకటించిన సీనియర్ ఫెలోషిప్పులకు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ అభ్యర్థులను నిర్ణయించింది. కేంద్ర సెలక్షను కమిటీ సిఫారుసుపై యీ ఫెలోషిప్పులు బహూకరించబడుతున్నాయి. ఈ సీనియర్ ఫెలోషిప్పుల విలువ నెలకు రు 250లు

ఈ ఫెలోషిప్పులు బహూకరించబడిన అభ్యర్థులలో క్రిందివారు ఉన్నారు:-

సివిల్ ఇంజినీరింగు:-శ్రీయుతులు టి.వి. నరసింహారావు, ఎమ్ సత్యనారాయణమూర్తి, పి సూర్యప్రకాశరావు, ఎన్. సూర్యారావు, పి యల్. నారాయణమూర్తి, ఎన్. వీరభద్రరావు దంతంవెట్టి, ఎన్. రాఘవాచారి ఎల్ హనుమంతరావు, కె.ఎన్ ప్రభాకర, ఎన్. చంద్రమౌళి, సి. వీరయ్య.

మెకానికల్ ఇంజినీరింగ్:-హెచ్. వాసుదేవరావు, గోపాలాచార్యులు సామవేదం, చెరుకూరి పద్మనాభన్, వి. రామమూర్తి.

ఎలక్ట్రికల్ ఇంజినీరింగు:- ఎమ్.కె. పరశురామ్, ఎమ్ ఎ. లక్ష్మీశాస్త్రాచార్, ఎన్. శ్రీనివాసప్రభు. కె. ప్రభాశంకర్, సి జి గురురాజారావు

వెయిటింగులిస్టులో వుంచినవారిలో క్రింది తెలుగు అభ్యర్థులున్నారు:-

సివిల్ ఇంజినీరింగు:-కె.కె.శ్రీధర్ రావు, వి. సూర్యనారాయణ, ఎం. రాధాకృష్ణ, డి. కృష్ణమూర్తి, ఎన్. నరహరిరావు, హెచ్.పి శర్మ, డి. వి. సూర్యనారాయణశర్మ.

మెకానికల్ ఇంజినీరింగు:- కె.కె. రామలింగం.

ఎలెక్ట్రికల్ ఇంజినీరింగు:- పి. నారాయణరెడ్డి, రమాకాంతశర్మ.

మంచి తెలివి తేటలుగల యువ పట్టభద్రులను అధ్యాపక వృత్తి స్వీకరించడానికి అర్హులుగా తర్ఫీదు ఇచ్చేందుకుగాను కేంద్ర ప్రభుత్వం సాంకేతిక అధ్యాపక శిక్షణ కార్యక్రమం రూపొందించింది. ఈ అయిదు సంస్థలలోనూ వారికి శిక్షణ ఇవ్వబడుతుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, ఖరగ్‌పూర్, రూర్కీ విశ్వవిద్యాలయం, గిండీ ఇంజినీరింగు కళాశాల, పూనా ఇంజినీరింగు కళాశాల, బెంగాల్ ఇంజినీరింగు కళాశాల, సిబ్‌పూర్. శిక్షణ పూర్తి అయిన తరువాత వారిని దేశంలోని వివిధ సాంకేతిక విద్యాసంస్థలలో అధ్యాపకులుగా నియమిస్తున్నారు.

శిక్షణ కార్యక్రమం వచ్చే నెలలో ప్రారంభమవుతుంది.

జనగామ తాలూకాలో పైర్లకు దెబ్బ

కాటక ప్రాంతంగా పరిగణించాలని విజ్ఞప్తి

జనగామ, ఆగస్టు 23

"ఈ సంవత్సరము వర్షములు లేక కొద్దిపాటి వర్షములు పడినందున వేసిన మెట్టుపైర్లు మాగాణి నార్లు యెండిపోవుచున్నవి. పశువులకు మేత లభించక అల్లాడుచున్నవి. వ్యవసాయ కూలీలు పనిలేక కూలిదొరకక తిండిగింజలు లభించక యిబ్బందిపడుచున్నారు" అని పి. సి. సి. ప్రతినిధి శ్రీ దారం వెంకటరాజయ్య తెలియజేస్తున్నారు.

"జనగామ తాలూకాను గ్రామ పాక్షింతంగా ప్రకటించి రిమ్యూనిస్తులు మాఫీచేస్తూ బకాయిల వసూళ్ళు ఆపి, యితరపన్నులు విధించకుండా చూడవలెననీ రెండుఎకరములుగల రైతుకు కూడ తకావీ లభించుటలను కొత్త బావులు త్రవ్వుటకు పాత బావుల పూడికలు తీయుటకునీటిసరఫరాకొరకు అయిలు యింజనులు తకావిపై ఇప్పించాలనీ ఆహార కొరతపోలు ఏర్పాటు చేయాలనీ వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

హత్యానేరానికి ఒకని ఉరితీత

హైదరాబాద్, ఆగస్టు 23

ఖమ్మం జిల్లా మాటూరు గ్రామానికి చెందిన మేడిసెట్టి రామకిష్టయ్యకి, అతడు కోల ఎల్లమంద అనే వ్యక్తిని హత్యచేసిననేరానికి వరంగల్ సెషన్స్ జడి మరణశిక్ష విధించాడు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు యీ శిక్షను ఖాయపరిచింది నిందితుడిని సికింద్రాబాదు జిల్లా జైలులో 1960 ఆగస్టు 10వ తేదీన ఉరితీశారు ఈహత్య 1958 ఏప్రిల్ 31 వ తేదీన జరిగింది.

అకాలీ పత్రికపై వార్తలనిషేధపుటుత్తర్వు

జలంధర్, ఆగస్టు 23

జలంధర్ లోని ప్రాంతీయ భాషా పత్రిక "అకాలీ పత్రిక" లో 2 నెలలపాటు భాషా వివాదానికి, పంజాబీ సూబా ఉద్యమానికి సంబంధించిన వార్తలేవీ ప్రకటించవలదని ఉత్తర్వు చేస్తూ పంజాబ్ ప్రభుత్వం నిషేధించింది.

బర్మా-చైనా సరిహద్దు ఒప్పందం

అక్టోబరు 1 న సంతకాలు సాధ్యం కావచ్చు

రంగూన్, ఆగస్టు 23

బర్మా చైనా సరిహద్దు వివాదాలనుగూర్చి ఒక అంగీకారం కుదిరినదని బర్మా ప్రధాని యును నేడు ప్రకటించారు. కొచ్చిన్ రాష్ట్రంలో 62-7 చదరపు మైళ్లు చైనాకు అప్పగించబడునుంది. ఇది బర్మా ఇవ్వదలచిన దానికన్నా 2.7 చదరపు మైళ్ళు హెచ్చు. చైనా తొలుత ఈ ప్రాంతములో 180 చదరపు మైళ్ళు తనకు చెందాలనీ క్లెయిమ్ చేసింది

అక్టోబర్ లోగా ఈ సరిహద్దు సంప్రదింపులు పూర్తి చేయబడి సరిహద్దు ఎల్లలు నిర్ణయించాలం వెళ్ళగ తర్వాత చేయబడుతవి,

పెకింగ్ లో అక్టోబర్ ఒకటవ తేదీన సరిహద్దు ఒప్పందంపై సంతకాలు జరుగుతాయి.

హైదరాబాద్ జిల్లా రైతాంగం మొఱ

కరవు పరిస్థితుల్ని గమనించియైనా బకాయి వసూళ్లను ప్రభుత్వం నిలిపివేయాలని విజ్ఞప్తి

(మా విలేఖరులనుండి) హైదరాబాద్, ఆగస్టు 23

హైదరాబాదు జిల్లాలో చెరువులు, బావులు, కుంటలు దాదాపు పూర్తిగా ఎండిపోయినట్లేననీ ఎక్కడైనా కొద్దిపాటి నీరున్నప్పటికీ అది వ్యవసాయానికి చాలినంతగా లేదని మొదట్లో కురిసిన వానలకు విత్తడము జరిగినప్పటికీ ఇప్పుడు వర్షాలు లేక ఆ మొక్కలన్నీ ఎండిపోతున్నాయనీ తెలుస్తున్నది.

హైదరాబాదు జిల్లాఅంతటా పశుగ్రాసముకూడా లభించక రైతాంగానికి పశువులుకూడా ఒక సమస్యగా మారినట్లు జిల్లాకాంగ్రెసు కార్యాలయాలనుండి తెలుపబడిన ఒక ప్రకటన ద్వారా తెలుపబడుతున్నది

దీనికి తోడుగా ప్రభుత్వము పాత బకాయిల్ని వసూలు చేయడానికి యీ యేడే ప్రయత్నించడముకూడా పుండుపై కారము జల్లినట్లవుతున్నదని రైతులు బాధపడుతున్నారు. రెవిన్యూ అధికారులు బకాయిల వసూళ్ళ సందర్భముగా రైతుల పశువుల్ని, ఆస్తిని పరైవాసరే స్వాధీనము చేసుకుంటున్నట్లుకూడా జిల్లాకాంగ్రెసు కార్యకర్తల ద్వారా తెలుస్తున్నది.

జిల్లాకాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ కొండా సత్యనారాయణరెడ్డి నాయకత్వాన పరిగి, వికారాబాద్ తదితర తాలూకాల ప్రతినిధులతో ఒక రాయబార వర్గము రైతుల కడగండ్లను యీనెల 18వ తేదీన కలెక్టరును కలిసి తెలియజరిచినది. కలెక్టరు తగు సహాయము చేయుటకు వాగ్దానము చేశారని తెలుస్తున్నది.

ప్రస్తుత కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వము బకాయి వసూళ్ళను నిలిపివేయాలని రైతులు కోరుతున్నారు.

వికారాబాదు తాలూకాలో

వికారాబాదుతాలూకాలోకూడా సుమారు రెండు మాసములనుంచి వర్షములులేవు పరిపంట బొత్తిగా మాడిపోయినది ఇతర పంటలుకూడ వాడి ఎండిపోయినవి. పశువులకు మేత లేకుండుటము లన చాల ఇబ్బందిగా ఉంది. కొన్నిచోట్ల పశువులు మరణించు చున్నవికూడా. రెండుమూడు రోజులలో వర్షములేని ఎడల ప్రజలు కాటక పరిస్థితికి గురికావచ్చునని వికారాబాద్ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి తెలియజేస్తున్నారు.

గజ్వేలు తాలూకా పరిస్థితి

గజవెల్లి తాలూకాలో తగిన వర్షం లేక దాదాపు రెండు మాసములు కావచ్చు చున్నదనీ పునాసపంటలు పూర్తిగా చెడిపోయిననవనీ కొన్నిప్రాంతాలలో విత్తనాలుకూడా వేయలేదనీ చెరువులు, కుంటలలో నీరులేక అలి పంటలు అధ్వాన్నముగా నున్నవనీ నార్లు ఎండిపోవుచున్నవనీ రామసాగరమునుండి మండల కాంగ్రెసు కార్యకర్తలు ప్రకటిస్తున్నారు. కొద్దిరోజులలోనే పశువులకు నీరుగ్రాసంకూడా దొరకక పోవచ్చునని తోస్తున్నది. గ్రామాలలో అధిక సంఖ్యాకులకు తినుటకు ధాన్యములేక ఉపవాసములు చేస్తు వున్నారని ఆవర్తమానములో ఉంది.

ఇదే సమయములో ప్రభుత్వము తకావి రెవిన్యూ బకాయిల కొరకు ఒత్తిడి చేయుచున్నారనికూడా పేర్కొన బడుతున్నది.

పంజాబ్‌లో వరదలు:

గ్రామాలు, రోడ్లు జలమయం

అనేక ప్రదేశాలలో రైలు మార్గాలకు గండ్లుపడి ప్రయాణాలకు ఆటంకం

అంబాలా, ఆగస్టు 23

గతవారమంతా అతి వృష్టి సంభవించి అనేక ప్రదేశాలలో నదులు వాగులు పొంగి పంజాబులో అనేక గ్రామాలు మునిగి పోయాయి పాటియాలాలో నిన్న ఒక స్త్రీ, ఇద్దరు ఆడపిల్లలు ఇళ్లు కూలిన ప్రమాదంలో చనిపోయారు. మొన్న ఇదే మాదిరి ప్రమాదంలో మరొకరుచనిపోయారు.

నాభా - పాటియాలాల మధ్య రైల్వేలైన్‌లకు గండిపడినందున రైళ్ళ రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. పాటియాలా - చండీగఢ్, పాటియాలా - నాభా, పాటియాలా - సంగ్రూర్, అంబాలా - హిస్సార్ తదితర మార్గాలు నీట మునిగిపోయినందునరోడ్డురవాణా సౌకర్యాలుకూడా దెబ్బతిన్నాయి.

తంగ్రి ఏరు పొంగి భాక్రా కాలువలో వరదలు వచ్చినందున సద్వానా శాఖలో ఒకకట్టకు గండిపడి అంబాలా తహసిల్‌లోని నంగల్ విభాగములో దాదాపు 25 గ్రామాలు ముంపు పాలైనాయి. దీనివల్లపొలాల్లోనిఖారీఫ్ పంటలన్నీ నీట మునిగి పోయాయి వరదనీరు అంబాలా - హిస్సార్ రోడ్డు పొడవున చాల ప్రదేశాన్ని ముంపుపాలొనర్చింది.

పాటియాలాకు 18 మైళ్ళదూరాన గల సమానానుండి చేరినవార్త ప్రకారం అక్కడి మార్కెటులో 6-8 అడుగుల నీరు ప్రవహిస్తున్నట్లు తెలిసింది. నాభానగరంలోకి కూడా వర్షపు నీరు ప్రవహిస్తున్నదట.

వరద బాధితులకు సహాయానికయి 25 వేలరూపాయలు రాష్ట్రప్రభుత్వం కేటాయించాలని పాటియాలా డిప్యూటీ కమిషనర్ శ్రీ సి ఎన్. థల్లా అన్నాడు.

రైలు మార్గంలో అనేకప్రదేశాల్లో గండ్లు పడినందున ఉత్తర రైల్వేలోని రాజపురా - భాదింటా స్టేషన్లలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది

ఒక గుడ్సు బండి గంగపాలు

గథియవాడ్ జిల్లాలోని సాహెబ్‌పూర్ - కమల్, ఉమేష్‌నగర్ స్టేషన్ల మధ్య ఒక రైలువంతెన గంగానది వరదలకుకొట్టుకుపోయినందున శనివారం రాత్రి ఒకగుడ్సుబండిలోని 16 పెట్టెలు నదిలో కొట్టుకు పోయాయి. బ్రేక్‌ల ద్వారా వీటిలో నాల్గు పెట్టెలు తిరిగి ఒడ్డుకు చేర్చబడ్డాయట.

సమ్మె సిబ్బందిపై ప్రభుత్వ వైఖరి

రాజ్యసభ ఆమోదం:

సమ్మెనిషేధంపై పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

కొందరు కేంద్ర ప్రభుత్వోద్యోగులు సమ్మెవిషయమై ప్రభుత్వం ఇటీవల గయికొన్న చర్యను నోటిమాట ఓటుతో రాజ్యసభ నేడు ఆమోదించినది.

నిత్యావసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సు విధింపును వ్యతిరేకిస్తూ శ్రీ భూపేశ్ గుప్త తెచ్చిన ప్రతిపాదనను సభ తోసిపుచ్చేసింది.

అంతకుముందు హోంమంత్రి శ్రీ పంత్ నిన్న యీ అంశంపై జరిగిన చర్చకు జవాబిస్తూ సభ తన ప్రతిపాదనను బలపరుస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పే కమీషన్ లా కమీషన్ మున్నగువాటివంటికమీషన్ కాదన్నారు. లాకమీషనుప్రభుత్వానికి సలహాలు మాత్రమే యివ్వగలదు. పే కమీషన్ వివాదాన్ని పరిష్కరించ గలదు.

ఆందోళన ఉండటంవలన ప్రభుత్వం లొంగిపోయిందనే ఆరోపణను శ్రీ పంత్ ఖండించారు. ప్రభుత్వోద్యోగుల సమ్మెల్ని నిషేధించడం వలన ట్రేడ్ యూనియనిజంకు ఎలా నష్టం కలుగుతుందో తనకు తెలియడం లేదన్నారు- చాల ప్రజాస్వామ్య దేశాలలో అట్టి నిషేధం ఉందన్నారు-

ప్రణాళిక విజయవంతం కావాలంటే ప్రభుత్వం ధరలస్థాయిని అదుపులో పెట్టాలన్నారు- గత దశాబ్దంలో ధరలుపెరిగి కరెన్సీ విలువ తగ్గిపోయిందన్నారు- అమెరికా, బ్రిటన్, కెనడా, జపాన్‌వంటి దేశాలలో పరిస్థితి అలా ఏర్పడ లేదన్నారు-

ధరలస్థాయిని నిలపడానికి అన్ని విధాల ప్రయత్నం జరగాలనీ అయితే పూర్తిగా కంట్రోళ్ళను అమలు జరపడం సాధ్యంకాదని శ్రీపంత్ అన్నారు.

సివిల్ ఉద్యోగులు తంతితపాలా, రైల్వే ఉద్యోగులు మాత్రమే సమ్మెచేయరాదని ప్రభుత్వం నిషేధించినదని శ్రీ పంత్ అన్నారు- ప్రభుత్వం నిర్వహించే ఫ్యాక్టరీలు మున్నగువాటిలో పనిచేసే కార్మికులకిది వర్తించదు.

కన్నెపల్లినుండిబెల్లంపల్లి వరకు బస్‌రోడ్ నిర్మాణము ఆవశ్యకత

కన్నెపల్లి, ఆగస్టు 23

ఆదిలాబాద్ లోని కన్నెపల్లి ప్రాంతము మిక్కిలి వెనుకబడి యున్నది. అందులో సిర్పూర్ తాలూకా లోని నాన్‌బ్లాక్ ప్రాంతములో ఐదువందల గ్రామాలకు ప్రవాణా సౌకర్యము లేదు ప్రజలకు రాకపోకలలో చాలా యిబ్బందులు తటస్థించు చున్నవి. ఆదిలాబాద్ జిల్లా పరిషత్‌లో సహితము యీ ప్రతిపాదన పెట్టబడినది. ఈ రోడ్డు నిర్మాణములో చెన్నూర్ సిర్పూర్ మరియు ఆసిఫాబాద్ తాలూకాల ప్రజలకు రాకపోకలలో చాలా సౌకర్యములు లభించగలవు. ఎందుకనగా కన్నెపల్లి గ్రామం యీ మూడు తాలూకాలకు సరాసరి కేంద్రమనవచ్చును.

మా పర్యాలో రవీ సంక్రాంతికు పాలిమంది తప్పక బెల్లంపల్లి వెళ్ళే ప్రయాణీకులు కనపడుచుందురు కంతియేగాకచుట్టుపట్ల గ్రామాలవారు యిది వ్యాపార కేంద్రముగా నున్నది. ఇచ్చట సోమవారం అంగడి జరుగును. కన్నెపల్లి గ్రామంలో ఒక సంవత్సరం తపాలాశాఖ మరియు మాధ్యమిక పాఠశాల ఏర్పడినవి. ఇన్నాళ్ళు ఆసిఫాబాదు నుండి 30-40 మైళ్ళు ప్రజలు ట్రాన్స్‌పోర్టు సౌకర్యాలు రాకపోకలకు చాలా యిబ్బందులు తటస్థించుచున్నవి

గద్వాల, ఆలంపురం తాలూకాలలో క్షామపరిస్థితులు

వర్షాలులేక పంటలు లేక ప్రజల యిబ్బందులు; పశుగ్రాసం లేక పశువుల మృతి

సత్వర సహాయానికై ప్రభుత్వానికి శ్రీ సత్యారెడ్డి విజ్ఞప్తి

గద్వాల, ఆగస్టు 23

మహబూబ్ నగరం జిల్లా గద్వాల శాసన సభ్యుడు శ్రీ డి.కె. సత్యారెడ్డి నేడొక ప్రకటనచేస్తూ వర్షాలులేక తెలంగాణలో-ముఖ్యంగా మహబూబ్ నగరం జిల్లాలోని గద్వాల, అలంపురం తాలూకాలలో తీవ్ర పరిస్థితి ఏర్పడినదని పేర్కొన్నారు

ఆయన యింకా యిలా పేర్కొన్నారు: "గత ఆరేడు సంవత్సరాలుగా గద్వాల, అలంపురం తాలూకాలకు అసలు వర్షాలులేకపోవడం, లేక క్రమరీతిలో వర్షాలు పడకపోవడం వలన పంటలకు ఎంతో నష్టం కలుగుతూ వచ్చింది ఈసంవత్సరం యింతవరకూ వర్షాలులేవు పరిస్థితి భరించ శక్యంగాని విధంగా ఉంది తెలంగాణకు వర్షాలుపడడానికి ఒకే ఋతు పవనం ఆధారం. ఆంధ్ర ప్రాంతానికైతే నైరృతి ఋతు పవనం వలన వర్షాలు పడకపోయినా ఈశాన్య ఋతుపవనం వలన పడవచ్చు. అందువలన వారు భవిష్యత్తుకొరకు ఆశాభావంతో ఉండవచ్చును.

"గత పదునిమిది సంవత్సరాలుగా సకాలానికి వర్షాలు లేకపోవడం వలన గద్వాల, అలంపురం తాలూకాలలో బావులు ఎండిపోయినవి. అందువలన బావులద్వారా సేద్యం చేసే అలవాటు అంతరించినవి. ఇప్పుడు బావులలో నీరూలేదు, పశువులకు గడ్డిలేదు. ప్రజలకు తిండిగింజలు లేవు, వ్యవసాయ కూలీలకు పనిలేదు. సరసరధర డిపోలను నెలకొల్పినా కొనడానికి సామాన్యప్రజల దగ్గర డబ్బు లేదు. గ్రామాలలో నీరు, పశుగ్రాసం లేక పశువుల మరణాలు ప్రారంభమైనవి. అదీగాక గద్వాల తాలూకా ఎర్రమట్టి, ఇసుక నేలలతో కూడి ఉంది చెప్పుకోదగ్గ నీటి పారుదల సౌకర్యాలేవీలేవు

అందువలన ప్రభుత్వం వెంటనే కరువు నివారణ పనులు ప్రారంభించి, వ్యవసాయవర్గానికి బుణాలిచ్చి, సరసరధరపావుల్ని అన్ని కేంద్రాలలోనూ నెలకొల్పాలి

ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేయబడినవికూడ. ఇంతవరకూ తగు చర్యలు గైకొనబడలేదు. ప్రజలుయింతటి తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు సత్వర సహాయం చేయడం ప్రభుత్వ విధి. సామాన్య మానవులకు రాజకీయాలతో నిమిత్తంలేదు వారికి ఆహారము, బట్ట, వసతి కావాలి. అందువలన ప్రభుత్వం మహబూబ్‌నగరం జిల్లాలో-ముఖ్యంగా గద్వాల, అలంపురంతాలూకాలలో-క్షామప్రాంతాలలోని పరిస్థితిని గమనించి నివారణ చర్యలకు సత్వరం నిధిని కేటాయించాలనీ, నిరుద్యోగ నివారణకు కుటీర గ్రామ పరిశ్రమల్ని నెలకొల్పాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ విషయంలో జాప్యంచేస్తే ప్రజలు పశువులు యింకా తీవ్రపరిస్థితికి లోనవవలసివస్తుంది."

భారతదేశములో ఇండోనీషియా రాయబారి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

శ్రీ రాడెన్ మొకార్తో నొటొవిడ్జోజో ఇండియాలో ఇండోనీషియా రాయబారిగా నియుక్తులైనట్లు, విదేశ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

శ్రీ నొటొవిడ్జోజో 1911 లో ఎలోరా (జవా)లో జన్మించారు జర్నాలో న్యాయశాస్త్రాన్ని అభ్యసించారు. 1952 నుంచి 1959 వరకు విదేశాంగమంత్రిగా పనిచేశారు.

బాల పక్షవాతం రాకుండా కోటి 45 లక్షల మందికి టీకాలు

లండన్, ఆగస్టు 23

బాల పక్షవాతం రాకుండా బ్రిట

వేద వాఙ్మయంలో "గంగగోవు పాలు"

శ్రీ నూకల సత్యనారాయణశాస్త్రి

"గంగగోవు పాలు గంటెడైనను జాలు" అనుసద్యపాదము ఆంధ్రులనోట అనాది కాలంనుంచీ పరంపరగా వినబడుతూనే ఉంది. కాని ఆ గంగగోవు అనే నామకరణం ఎందుకు చేశారో ఎప్పుడు చేశారో దానికి కారణం ఏమిటో చాలమంది పరిశోధించి ఉండరనుకుంటాను. దీనిని విమర్శిస్తే గంగగోవు వేదకాలంనాటిదనిన్నీ యజ్ఞ కర్మలలో ఉపయోగపడే ధేనువునకే గంగగోవు అనే నామకరణం చేశారనీ తెలుస్తుంది.

సోమయాగంచేసిన యజమాని ప్రతిమాసము అమావాస్యకు "దర్శేష్టి" అనే యాగమును చేయవలసి ఉంటుంది. దానిలో "సాన్నాయ్యమును" (పెరుగు) హోమం చేయవలసి ఉంటుంది. ఆ సాన్నాయ్యానికి ఉపయోగపరిచే పాలను సమంత్రకంగా పితుకోవాలి. ఆ ధేనువునకే యాజ్ఞికులు "గంగ" అని పేరుపెట్టారు. ఆ పితికిన పాలను వైదికాగ్నులందు కాచి తోడు పెట్టిన దానికే సాన్నాయ్యం అని పేరు.

ఇంక యజ్ఞాలలో కూడా ఈ "గంగగోవు"యొక్క ఉల్లేఖ కనబడుతూంది.

సోమయాగంలో "ప్రవర్గ్య" అనే కర్మ భాగముంది. దానిలో ఉపయోగపడే మట్టి పాత్రకే ప్రవర్గ్య పాత్రి అంటారు. అది మన కూజాలా ఉంటుంది. ఆ కూజాలో ఆజ్యంపోసి అది మరిగిన తరువాత దానిలో సమంత్రకంగా గోక్షీరాలు పోయాలి. ఆ గోవునకే గంగగోవు అని పేరు. దానిని మంత్రంతోనే "గంగ ఏహి ఏహి గంగగోవా! రా, రమ్ము" అని 3 సార్లు ఆహ్వానిస్తారు. అది రాగానే యజ్ఞశాలకు దక్షిణ భాగాన తూర్పుముఖంగా ఆవును నిలబెట్టి పాలు పితకాలి. దీన్నిబట్టి పాలు పితికేవాడు ఆవుకు ఎడమవైపు కూర్చోవాలని తెలుస్తుంది. ఆ వైదికాచారమే నేటికిన్నీ ఆచరణలో ఉంది.

పిమ్మట దానికి బందంవేసి పొదుగు కడిగి స్తవనములను సమంత్రకంగా చేపట్టి పాలుపితకాలి.

ఈ ఆచారాన్ని అనుసరించే లోకంలో బందం వేసి పితకడం ఆచారమైంది. ఈ ఆచారాన్ని కొందరు అపార్థం చేసుకొని తన్నే ఆవుకే బందం వెయ్యాలనుకుంటున్నారు. బందం వేయకుండా పితికిన పాలు వైదిక కర్మలకు పనికిరాదని వారికి తెలిస్తే అలా అభిప్రాయపడి ఉండరు పోదురు.

తరువాత గోధ్రిలో (చిన్న చెంబు) పితికిన పాలను పయస్థాలిలో (పెద్ద పొంబుడ్డి) పోస్తూఉండాలి. అందుకే మనవారు చిన్న చెంబులో పితికి పెద్ద చెంబులో పోస్తూ ఉంటారు. అలా చెప్పడంలో ఒక పొకర్యం కూడా ఉంది. ఆ పాలు సగం పితికిన తరువాత ఆవు తన్నితే మొత్తం పాలు చెంబు పోవడంకంటె చిన్న చెంబులో పితికితే అంత మాత్రమే నష్టం కలుగుతుంది.

ఆ చిన్న పాల చెంబు ఎట్లా ఉండాలో దేనితో తయారు చెయ్యాలో ఆపస్తంబ సూత్రంలో ఈలా చెప్పబడింది.

"ఏతస్యా ఏవ మృణ్మో దోధ్రీ కరోతి" ప్రవర్గ్యపాత్రలను చేసిన పుట్టమట్టితోనే దోధ్రీలను రెండు తయారు చెయ్యాలి. దోధ్రీ అంటె గరిటె ఆకారంగా ఉండే పాత్ర. మృణ్మయ పాత్ర. దాని ఆకారం ఏనుగు పెదవి వలె పాలు వంచి పోయడానికి వీలుగా ఉండాలి. ఆ. సూ. "హస్యోష్ఠే ప్రసేచనవతీ" అనగా చంటి పిల్లలకు పాలు పోసుకునే మిట్టె గిన్నె వలె ఉండాలి. ఆ గంగగోవు పాలు ఆ మిట్టె గరిటెతో మూడుసార్లు సమంత్రకంగా ప్రవర్గ్య పాత్రలో పోయాలి. దానినే మనవారు "ప్రవర్గ్యలోపాలుపోయుట" అంటారు. దీన్నిబట్టి "గంగగోవు పాలు గంటెడైనను జాలు" అనే నానుడి కవిత్వంలోకి ఎక్కింది!

అసలు గోక్షీరమే పవిత్రమైనది. దానిలో యజ్ఞ కర్మలలో మంత్రి సంస్కృతమూతే మరీ పవిత్రమైనది. అంత పరమ పవిత్ర తరమైన దుగ్ధం దోధ్రీ మాత్రమేనా (గంటెడైనా) యజ్ఞ కర్మకు సరిపడుతుంది.

ఈ గంగగోవు భర్త అయినందునో ఏమో గంగిరెద్దు అనే పేరు వచ్చింది! మిస్టర్ మూర్తిగారి భార్య మిసెస్ మూర్తి అయినట్లే గంగగోవుయొక్క భర్త గంగిరెద్దు అయి ఉండవచ్చును.

కాని వేదంలోగాని స్మృత గ్రంథంలోగాని గంగ వృషభమని గాని గంగిరెద్దనే అర్థంవచ్చే ఇతర పదంగాని కనిపించదు.

ఇంత భావం మనసులో పెట్టుకునే మన వేమనయోగి "గంగగోవు పాలు గంటెడైనను జాలు" అన్నాడు. ఇంత వైదిక భావము నెరిగిన వేమనయోగి యొక్క వైదిక విజ్ఞాన మెంతటిదో పరిశీలించండి.

బ్రిటన్‌లో చెవిటివారికి విద్యా బోధన పద్ధతులు

భారతీయ మహిళ పరిశీలన

లండన్, ఆగస్టు 23

మాంచెస్టర్ విశ్వవిద్యాలయంలో చెవిటి పిల్లల విద్యా బోధన పద్ధతులను కలకత్తా ఉపాధ్యాయిని కుమారి అనుభూతిబోస్ పరిశీలించారు. ఈ పద్ధతులలో రెండు సంవత్సరాలు తరిఫీదు పొందారు. సెప్టెంబరులో భారత దేశానికి తిరిగి వస్తారు.

బ్రాడ్‌పర్డు ముస్లింలు మసీదు కట్టే కృషి

బ్రాడ్‌ఫర్డులోని 5,000 ల మంది ముస్లిమ్‌ల సౌకర్యానికి త్వరలో ఒక మసీదు నిర్మాణం జరుగుతుంది. శ్రీ ఇమామ్ మొహిఉద్దీన్ అధ్యక్షతన ఇటీవల జరిగిన సభలో యీ నిర్ణయం చేశారు. పార్థివలవంటి మత వ్యవహారాలు మాత్రమే కాక సమాజశాలు జరిపేందుకు ఉపయోగపడే మందిరాలూ, దుకాణాలు పెట్టుకునేందుకు గదులూ కూడా యీ కొత్త భవనంలో ఉంటవట. భవనానికి విరాళాల సేకరణ కృషి జరుగుతోంది.

1959-60లో జరిగిన ఉప ఎన్నికలు

న్యూఢిల్లీ, ఆగస్టు 23

1959 ఏప్రిల్, 1960 మే నెలల మధ్య లోక్‌సభకుఆరూ రాష్ట్ర శాసన సభలకు 39 అంటే మొత్తము 45 ఉప ఎన్నికలు జరిగాయి.

ఈ ఉప ఎన్నికలలో ఓటు చేసిన వారి సంఖ్య మొత్తం ఓటర్ల సంఖ్యలో సగటున నూటికి 45 వంతులుంది. ఆ నియోజకవర్గాలలోనే గత ఎన్నికలలో ఓటు చేసినవారి సంఖ్య మొత్తం ఓటర్ల సంఖ్యలో నూటికి 48.6 వంతులుంది.

ఫలితాలను సింహావలోకనం చేసి చూస్తే, భారత జాతీయ కాంగ్రెసు 17 స్థానాలను నిలబెట్టుకుంది. 9 స్థానములు గెలుచుకుంది. ఆరు స్థానాలను పోగొట్టుకుంది. భారత కమ్యూనిస్టు పార్టీ ఒక స్థానం గెలుచుకుంది. మూడు పోగొట్టుకుంది. భారతీయ జనసంఘ్ ఒక స్థానం పోగొట్టుకుంది. స్వతంత్రులు 4 స్థానాలు నిలబెట్టుకున్నారు. 4 స్థానాలు గెలిచారు. 5 స్థానాలు పోగొట్టుకున్నారు ఇతర పార్టీలు 2 స్థానాలు నిలబెట్టుకున్నాయి. ఒక స్థానం గెలుచుకున్నాయి. ఒక స్థానం పోగొట్టుకున్నాయి.

పార్టీలవారీ వివరాలు

పార్లమెంటుకు జరిగిన ఆరు ఉప ఎన్నికలలోనూ ఐదింట కాంగ్రెసు పార్టీ నెగ్గింది. ఒక ఉప ఎన్నికలో కమ్యూనిస్టు నెగ్గింది. అందులో యిరువరకు కాంగ్రెసుపార్టీవి 4 స్థానాలూ, స్వతంత్రులవి 2 స్థానాలూను.

రాష్ట్ర శాసన సభలకు ఎన్నుకోబడిన 39 మంది అభ్యర్థుల పార్టీ వివరాలు యివి:- కాంగ్రెసు-26; ప్రజా సోషలిస్టు- 1, కమ్యూనిస్టుపార్టీ-1, స్వతంత్రులు-8, ఇతర పక్షాలు-3.

ఆంధ్రప్రదేశ్, బీహారు, బొంబాయి, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాలు రాష్ట్రాలలోనూ, హిమాచల్‌ప్రదేశ్ కేంద్ర పాలిత ప్రాంతంలోనూ తలా ఒక నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఉప ఎన్నికలు జరిగాయి.

వీటికి 18 మంది అభ్యర్థులు పోటీ చేశారు. గత ఎన్నికలలో ఆ నియోజక వర్గాలలో అభ్యర్థుల సంఖ్య 25.

రాష్ట్ర, శాసన సభలకు జరిగిన ఉప ఎన్నికల వివరాలివి:- ఆంధ్రప్రదేశ్-7, అస్సాం-3, బీహారు-4, బొంబాయి- 2, మధ్యప్రదేశ్-5, మద్రాసు- 4, మహారాష్ట్ర - 1, మైసూరు-3, ఒరిస్సా- 3, రాజస్థాన్-1, ఉత్తరప్రదేశ్-5, పశ్చిమబెంగాల్ 1.-

---

తిరువూరు తాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెసు

విస్సన్నపేటలో కార్యకర్తల సమావేశం

తిరువూరు, ఆగస్టు 23

తిరువూరు తాలూకా వ్యవసాయ కూలి కాంగ్రెస్ కార్యకర్తల సమావేశము విస్సన్నపేట టౌనాలో, మైలవరం బ్లాకు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రాజ సూరానేని వెంకటరాజగోపాల నరసింహారావుగారి అధ్యక్షతను ఈ మధ్య జరిగినది.

సదరు సమావేశమును కృష్ణా జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దాసరి సంజీవరావుగారు ప్రారంభిస్తూ యీ దిగువ ఉపన్యాసము యిచ్చిరి. మీ తిరువూరు తాలూకా వ్యవసాయ కూలి కాంగ్రెస్ కార్యకర్తలు యీ సభకు నన్ను ప్రారంభకులుగా ఆహ్వానించినందులకు మీకు నా ధన్యవాదములు. తిరువూరు తాలూకాలోని వ్యవసాయ కూలీలు తదితరులు విరివిగా వ్యవసాయ కూలీ కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్‌ను బలపర్చవలసినదిగా కోరిరి. వ్యవసాయ కూలీలకు యింతవరకూగాని ఇకముందు గాని కాంగ్రెస్ సంస్థవల్ల ఏ విధమైన సహాయములు జరుగవనిరి. కాంగ్రెస్ ప్రభుత్వమువారు కౌలుదారి చట్టమును వ్యవసాయ కూలీలకు, కూలి చట్టమును, బంజరు భూములు పంచుటకు జి. ఓ. లు ప్యాసుచేసి యున్నారు. ఇప్పుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ డి. సంజీవయ్య వ్యవసాయ కూలి కుటుంబమునుండి అభివృద్ధికి వచ్చినవారే. ఆయన ప్రభుత్వమును మన వ్యవసాయ కూలీలు అందరును బలపర్చవలసి యున్నది. కృష్ణా జిల్లాలోని బంజరు భూములన్నియు నిరుపేదలైన వ్యవసాయ కూలీలకు పంచుటకు క్రింది ఉద్యోగులకు ప్రభుత్వమువారు ఆర్డర్లు యిచ్చియున్నారు. గాని పాగుదాయక భూములన్నియు ప్రక్కనున్న రైతుల ఆక్రమణ క్రిందనున్నవి. ఇక పోతే వాగులు, కొండ గుట్టలు మాత్రము బంజర్లుగా నున్నవి. సదరు నివాయి జమాదారులు ఆక్రమణ క్రిందనున్న బంజరు భూములు కూడ ప్రభుత్వమువారు వశపర్చుకొని వ్యవసాయ కూలీలకు యివ్వగలరు. సదరు బంజరు పంపిణీ కార్యక్రమములో జిల్లా వ్యవసాయ కూలి కాంగ్రెసు కార్యకర్తలు ఆ తాలూకా కాంగ్రెసు కమిటీలు, ఆయా నియోజక వర్గ కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. లు సహాయ సంఘ పరిషత్తులు కూడ మీకు లభించగలవు. గాని మీరు కాంగ్రెస్ సంస్థకు అనుబంధ సంస్థగా నుండిన వ్యవసాయ కూలి కాంగ్రెస్‌ను బలపర్చవలసినదిగా మీకు విజ్ఞప్తి చేయుచున్నాను.

శ్రీ అత్తునూరి బాపిరెడ్డిగారు రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు కావలసిన సౌకర్యములు కాంగ్రెసు సంస్థద్వారానే జరుగును గాని వేరే యింకొక పార్టీవలన మాత్రము జరుగదనిరి. అందువల్ల మీరు కాంగ్రెసుకు అండదండగా వుండి మీయొక్క అవసరములు తీర్చుకోవలసినదిగా చెప్పిరి.

శ్రీ తలారి నుబ్బారావుగారు, శ్రీ మల్లెల నాగయ్యగారు, శ్రీ గుడిసె నరసింహారెడ్డిగారు, శ్రీ కావలి అరుణాచలరావుగారు (పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు మద్దులపర్వ) వ్యవసాయ కూలీల స్థితిగతులను గురించి మాట్లాడిరి.

సభాధ్యక్షులు శ్రీ రాజసూరనేని వెంకట గోపాల నరసింహారావుగారు మాట్లాడుతు మైలవరంబ్లాకు పంచాయతీ సమితిలో 14 బావులు శాంక్షన్‌లో 7 బావులు హరిజనులకు త్రవ్వించితిమనిరి. మరియు హరిజనులకు మూడు బ్యాండు సెట్లు యిప్పించితిమనిరి. 4200 రూ. లోను అప్లికేషనులు రాగ సదరు 42000 రూ॥ లలో హరిజనులకు బీదరైతులకు ఎక్కువగా లోను శాంక్షన్ చేస్తిమనిరి. టీచర్స్‌జీతములు యిప్పువిషయములో నెల మొదటి తేదీకే యిప్పునట్లు ఆర్డర్లు ఇచ్చియున్నామనిరి. హరిజనులు, బీదరైతులకు కాంగ్రెసు సంస్థద్వారానే అనేకమైన సదుపాయములు జరుగుచున్నవనిరి. ఇంకా ప్రభుత్వము వారివలన ఇతోధికముగా సహాయము పొందవలెననిన మీరు మీ గ్రామములలో గ్రామసంఘాలు పెట్టుకొని ఐక్యతగా నుండవలెనని చెప్పిరి.

ప్లానింగు కమిషను తాలూకు విద్యా వ్యవహారాల పరిశీలక బృందం సిఫార్సులు

ప్లానింగు కమిషను తాలూకు విద్యా వ్యవహారాల పరిశీలకబృందం సమావేశం ఈమధ్య సమాప్తమయింది. దీనిలో నాలుగు సంఘాలు చేసిన సిఫార్సులు పరిశీలించబడినవి. ప్రాథమికవిద్య, సెకండరీ విద్య, సాంకేతిక విద్యతోసహా ఉన్నతవిద్య వీటికి సంబంధించిన వ్యవహారాలను పరిశీలించడానికి మూడు సంఘాలు, యువకులు, భాషలు, అంగవికలులకు విద్యాబోధన సాంస్కృతిక కార్యక్రమాలను పరిశీలించడానికి ఒక సంఘాన్ని మొత్తం నాలుగు సంఘాలను నియమించడం జరిగింది. ఈ సంఘాలకు వరుసగా శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, డాక్టర్ తారాచంద్, శ్రీ సి. డి. దేశముఖ్, డాక్టర్ వి.కె. ఆర్.వి. రావు అధ్యక్షత వహించారు. ఈ నాలుగు సంఘాల సిఫార్సులను సమన్వయ పరచడంకోసం శ్రీ సి. డి. దేశముఖ్ అధ్యక్షతన మరోసంఘం కూడా నియమితమైంది. ఈసంఘం త్వరలో సమావేశమై భవిష్యత్కార్యక్రమాన్ని సూచిస్తుంది.

ముసాయిదా ప్రణాళికలోనికొన్ని ప్రతిపాదనలను విస్తృత పరచాలని ఈ సంఘాలు సూచించాయి. కొన్ని సందర్భాలలో ఇందు నిమిత్తం అదనపు ఖర్చు చేయవలసి ఉంటుంది.

6-11 ఏళ్ళ మధ్య వయస్సుగల పిల్లలకు ఉచిత నిర్బంధప్రాథమికవిద్య నేర్పాలనే లక్ష్యాన్ని సాధించగలందులకై అన్ని రాష్ట్రాలలో ముఖ్యంగా ప్రాథమికవిద్యతక్కువగాఉన్న రాష్ట్రాలలో ప్రాథమికవిద్యపట్ల ఉత్సాహాన్ని రేకెత్తించాలనీ, గ్రామీణప్రాంతాలలో మహిళా బాలికా విద్యపట్లగల వ్యతిరేక భావాన్ని తొలగించాలనీ కమిటీ సూచించింది. బాలిక విద్యాభివృద్ధికి జాతీయ బాలికావిద్యామండలి సూచించిన ప్రత్యేక సహాయ కార్యక్రమాన్ని అమలుజరపాలని కూడా సిఫార్సు చేయడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలకోసం అడిగిన డబ్బును రాష్ట్ర ప్రభుత్వాలకు తప్పక అందజేయాలి. అన్ని సామాన్య విద్యాకార్యక్రమాలలోని బాలికలచదువునిమిత్తం తగినంత డబ్బును కేటాయించవలసిందిగా ఉత్తర్వులు జారీచేయాలి. ముఖ్యంగావెనుకబడిన రాష్ట్రాలలో బాలికా విద్యాభివృద్ధి నిమిత్తం తగిన పరిపాలనా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఆడ టీచర్లకు తగినన్ని శిక్షణ సంస్థలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలనీ ఉచిత వసతి సౌకర్యాలు, ప్రత్యేక అలవెన్సులు మొదలైనవి కల్పించడంద్వారాముఖ్యంగా గ్రామీణప్రాంతాలలోని మహిళలుఉపాధ్యాయులుగా పనిచేయడానికి ముందుకు వచ్చేట్టు ప్రోత్సహించాలనీ కమిటీ సూచించింది.

సెకండరీ విద్య

హైస్కూళ్లను ఇంకా విరివిగా హయ్యర్ సెకండరీ స్కూళ్లకింద మార్చాలనీ ఇంకా ఎక్కువగా బహుశాఖా సాధక పాఠశాలలను ఏర్పాటు చేయాలనీ, సిఫార్సు చేయబడింది. హయ్యర్ సెకండరీ పాఠశాలలలోని ఉపాధ్యాయులు 60 ఏళ్ళకు ముందు రిటైరు కాకూడదనీ, సైన్సునేర్పే ఉపాధ్యాయులు, మామూలుగా ఏ సబ్జెక్టులలో టీచర్లు తక్కువగా ఉంటారో ఆసబ్జెక్టులు నేర్పే ఉపాధ్యాయులు శరీరధార్ఢ్యంఉంటే 65 ఏళ్ళ వరకూ పనిచేయడానికి అవకాశం కల్పించాలనీ, సిఫార్సుచేశారు. సైన్సు పాఠ్యప్రణాళికలోని రెండుసబ్జెక్టులలో ఉపాధ్యాయులకు శిక్షణఇచ్చేనిమిత్తం, విశ్వవిద్యాలయాలు 9 నెలల సర్టిఫికెట్టు తరగతులను ఏర్పాటుచేయాలి. ఒక సబ్జెక్టును బోధించే గ్రాడ్యుయేటు టీచర్ల కోసం నాలుగున్నర నెలల స్వల్పకాలిక సర్టిఫికెట్టు తరగతులను ఏర్పాటుచేయవచ్చును. హైస్కూళ్ళలోని బి.ఎస్‌సి. టీచర్లను విశ్వవిద్యాలయాలలో ఎమ్.ఎస్‌సి. టీచరుకు అదనపు సీట్లు కేటాయించాలి. శిక్షణ పూర్తి అయినతర్వాత వారు పాఠశాలలో తిరిగి చేర్చుకుంటామని హామీ ఇవ్వాలి.

ఉన్నత విద్య

సైన్సు విద్యార్థుల శాతాన్ని తృతీయప్రణాళికా కాలంలో 30 నుంచి 40కి పెంచాలని ముసాయిదా ప్రణాళికలో చేసిన సిఫార్సును ఉన్నత విద్యా సంఘము ఆమోదించింది. ప్లానింగ్ కమిషను రాష్ట్ర రంగంలో విద్యకోసం డబ్బు కేటాయించేప్పుడు, రాష్ట్రప్రభుత్వాలు కొత్త యూనివర్సిటీలను ఏర్పాటుచేయదల్చుకుంటే, అవి యూనివర్సిటీ గ్రాంట్ల కమిషనుతో ముందుగా సంప్రదించాలని, ఒక నిబంధన పెట్టాలంటూ కమిటీ సిఫార్సు చేసింది.

వ్యవసాయ, వైద్య విద్యా ప్రమాణాలను అభివృద్ధి పరచడంలో మరింత సమర్థంగా తోడ్పడేందుకు యూనివర్సిటీ గ్రాంట్లకమిషనుకు అవకాశం కల్పించాలని కూడా వారు సిఫార్సు చేశారు

క్రమశిక్షణను, సమైక్యతను యువకులలో పెంపొందించే కార్యకలాపాలను ప్రోత్సహించాలని సిఫార్సుచేయబడింది. యువకులలోజాతీయసమైక్యతా భావాన్ని పాదుకొలిపే కార్యక్రమాలకు కమిటి చాలాప్రాధాన్యంఇచ్చింది జాతీయ క్రమశిక్షణా పథకాన్ని విస్తృతపరచాలని సిఫార్సుచేశారు.

హిందీ, సంస్కృతాలనే కాక, రాజ్యాంగంలో పేర్కొన్న ఇతర భాషలను కూడా అభివృద్ధిపరచడానికి పూనుకోవాలనీ వివిధ రాష్ట్రాలలో భాషాకేంద్రాలను నెలకొల్పాలనీ, మరో సిఫార్సు చేయబడింది. తృతీయ ప్రణాళికలో నిరక్షరాస్యతా నిర్మూలన కార్యక్రమాలను కట్టుదిట్టంగా సాగించాలనీ, వయోజన విద్యా సంస్థల పథకాన్ని బలపరచాలనీ, సిఫార్సు చేశారు.

మోటారు కార్లలో సమశీతల సౌకర్యాలు

లండన్, ఆగస్టు 23

మోటారు కార్లలో సమశీతల సౌకర్యాలను అమర్చేందుకు ఉపయోగపడే ప్రయోగాలు టునీషియా ఎడారిలో జరుగుతున్నవి. శ్రీ డి. డబ్ల్యు. కాస్లీ చేయక త్వాన లండన్‌లోని స్మిత్స్ మోటార్ ఆల్ సెసరస్ లిమిటెడ్ తరఫున నలుగురు నిపుణులు వాక్స్‌హాల్ వెలాక్స్, హంబర్ హోక్ మోటర్స్ కార్లతో యీ ప్రయోగాలు జరుపుతున్నారు. వాక్స్‌హాల్ కారులో శక్తివంతమైన రెఫ్రిజిరేటర్ అమర్చారు. గాలిని చల్లపరిచే మరి రెండు పరికరాలను కారుకు ముందూ వెనుకా అమర్చారు. ఎండలో ఉన్న కారులోని బేడీగాలిని ఎంతసేపటిలో చల్లపడేట్టు చేయవచ్చు? కారులోపలి గాలికీ-బయటి గాలికీ ఉష్ణోగ్రతలూ తేడా ఎంత ఉంటుంది అనే ప్రశ్నలకు ఈ ప్రయోగాలలో సమాధానాలను అన్వేషిస్తారు. ఆగస్టు 21 వ తేదీన ఈ నిపుణులు లండన్‌కు తిరిగివచ్చిన తరువాత పూర్తి నివేదిక ప్రకటితమవుతుంది.

బ్రిటన్‌లో శిక్షణపొందిన భారతీయ ఇంజనీర్లు

పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్ ఉక్కు కర్మాగారంకోసం శిక్షణ పొందుతున్న భారతీయులలో కొంతమంది పదిహేను రోజులలో స్వదేశానికి తిరిగి రానున్నారు. యునైటెడ్ కింగ్డమ్‌లో శిక్షణ పొందుతున్న భారతీయులలో ఇది ఎనిమిదవ జట్టు ఇప్పుడు శిక్షణ పూర్తి కావస్తున్న వారిలో శ్రీ రాజేందర్ కె. జైన్ ఒకరు. మిడిల్స్ బరోలోని డోర్మన్, లాంగ్ కంపెనీ తాలూకు ఉక్కు కర్మాగారంలో పనిచేశారు. శిక్షణ కాలం చాలా హాయిగా గడిచినదనీ, తోటి ఉద్యోగులు తనతో కలిసి మెలిసి వ్యవహరించారనీ చెప్పారు.

ప్రఖ్యాత భారతీయ చిత్తరువులు: లండన్‌లో ప్రదర్శన

రెండు వందల సంవత్సరాలక్రిందట థామస్, విలియమ్ డేనియెల్ సోదరులు ఇంగ్లండునుంచి భారతదేశం వచ్చి, భారతీయ "జీవన విధానము", ప్రకృతి సౌందర్యాలను వివరించే చిత్తరువులు చాలా తయారు చేశారు. వాటి పునర్ముద్రణ ప్రతులు అనేకం ఉన్నవి. మొదట వారు రచించిన బొమ్మలను దాదాపు వంద బొమ్మలను కామన్వెల్తు ఇన్‌స్టిట్యూట్ (లండన్) లో ఆగస్టు 26వ తేదీనుంచీ జరిగే ప్రదర్శనలో చూపిస్తారు. ఈ ఇద్దరు కళాకారుల చిత్తరువుల ప్రదర్శనలలో యిదే మొదటిది.

గుర్రం జబ్బు ప్రమాదం

జాగ్రత్తా చర్యల వివరణ

హైద్రాబాద్, ఆగస్టు 23

రాజస్థాన్‌లో ఒక రకం గుర్రం జబ్బు గుర్రాలకీ, కంచరి గాడిదలకీ, గాడిదలకీ తీవ్రంగా వ్యాపిస్తున్నట్లు తెలుస్తున్నది. కాబట్టి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాల సరిహద్దు జిల్లాలనుంచి యీ రాష్ట్రములోనికి గుర్రాలు, గాడిదలు ప్రవేశించడాన్ని అరికట్టడానికి తక్షణ చర్యలు తీసుకోవడం అవసరమైంది. ఈ విషయాన్ని తీక్షణంగా గమనిస్తూ వుండవలసిందిగానూ, వ్యాధి నిరోధక చర్యలకు సన్నద్ధులుగా వుండవలసిందిగాను పశుపోషణశాఖ అధికారులను కోరడమైనది. అయినప్పటికీ ప్రజా సహకారం అవసరం. ఎవరైనా యీ వ్యాధి లక్షణాలు గల గుర్రాన్ని చూడవలసి వస్తే ఆ సంగతిని తమకు సమీపంలోనున్న వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌కు తెలియపరచవలెను.

ఈ రకం జబ్బు గుర్రాలకి, కంచర గాడిదలకీ, గాడిదలకి వస్తుంది. ఈ జబ్బు ఒక జంతువు నుంచి ఇంకొకదానికి కేవలం అవి కలిసి వుండటంవల్ల వ్యాపించదు. దోమలు, క్రిములు కాటువల్ల వ్యాపిస్తుంది.

ఈ జబ్బు తేమగావుండే పల్లపు ప్రదేశాలలో వేసవి, వర్షఋతువులలో వస్తుంది. జబ్బు వివిధ రకాలుగా వుంటుంది. కడుపులో, కాళ్లలో, మొఖాన, మూత్రాశయంలో ఒక విధమైన బాధ కలుగజేస్తుంది. శరీరోష్ణతలో కూడ మార్పులు సంభవిస్తాయి. అస్వస్థతకు సూచనగా కొన్ని గుర్రాలు కూర్చోవటం, లేవటమూ చేస్తుంటాయి. ఆహారంకూడ సరిగా తీసుకోవు. ఈ జబ్బు తీవ్రత 48గంటల నుంచి 96 గంటలవరకు లేక అంతకు మించి వుండవచ్చు. ఈ తీవ్రతలో జంతువు మరణించబోయేముందు ఉష్ణోగ్రత బాగా దిగజారిపోతుంది.

దీనికి నివారణ చర్యలుగా గుర్రాలను పరిశుభ్రంగా వుంచటం, రాత్రిళ్లు పొగమంటలు వేయటము చేయాలి. ఈ జబ్బు సోకితే తక్షణం సమీపంలోని పశువుల ఆసుపత్రికి తీసుకెళ్ళాలి. రాష్ట్ర ప్రభుత్వము అధికమత్తతతో రోగం రాష్ట్రంలోకి జొరబడనీ కుండా సాధ్యమైన చర్యలన్నీ తీసుకుంటూ వుంది. అయినా ప్రజాసహకారం అత్యవసరం. ఈ రోగ లక్షణాలు ఏ గుర్రానికైనా వ్యాపించినట్లు తెలిస్తే, వెంటనే సమీపంలోగల వెటర్నరీ అసిస్టెంటు సర్జనుకు వర్తమానం అందజేయవలెను.

రాగి తదితర ఖనిజాల ఉత్పత్తి

పెంపొందించే కార్యక్రమం

కొత్త ఢిల్లీ, ఆగస్టు 23

రాగివంటి ఖనిజాలను సత్వరంగా అభివృద్ధిపరచేందుకుగాను రూపొందించవలసిన కార్యక్రమం యిక్కడ జరిగిన కేంద్ర ఉక్కు, గనులూ, యింధన మంత్రిత్వశాఖ తాలూకు యిష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశంలో వివరించబడింది.

రాజస్థాన్‌లో ఖేత్రీ, దరిబోబలలోనూ, సిక్కింలో భోటాంగ్, పచేకానీలలోనూ, ఆంధ్రప్రదేశ్‌లో గనిలోనూ తృతీయ ప్రణాళికా కాలంలో యీ కార్యక్రమాలను కేంద్రీకరించాలని ప్రభుత్వం ఉద్దేశించింది.

గత అయిదు సంవత్సరాలలోనూ భారతదేశంలో రాగి లోహం వాడకం యించుమించు రెట్టింపయిందని మంత్రి అన్నారు. 1961 నాటికి రాగి లోహం వాడకం 66 వేల టన్నుల వరకూ వుంటుందనీ, తృతీయ ప్రణాళికా కాలంలో సగటున సాలీనా ఆ వాడకం 81 వేల టన్నులకు పెరుగుతుందనీ అంచనా వేయబడింది.

ప్రపంచంలో ఉక్కు అవసరాలు రాను రాను వృద్ధి అవుతున్నాయనీ, అందువల్ల ఉక్కు ఎగుమతి చేయడానికి అవకాశం వుందనీ, జపాను, పాకిస్తాను, హాంగ్‌కాంగ్, యునైటెడ్ స్టేట్సులకు యిదివరకటినుంచే ఉక్కు యినుము ఎగుమతి అవుతోందనీ కూడా మంత్రి చెప్పారు.

ఉక్కు కర్మాగారాలలో కార్మిక శాసనాలను అమలుజరపాలనే కోరికనీ, వాటి అమలులో యిప్పుడేవైనా లోపాలువుంటే, అవి ఆ కర్మాగారాలు యింకా నిర్మాణ దశలో వుండడంవల్లనే అని మంత్రి సర్దార్ స్వరణ్ సింగ్ వివరించారు.

కారు నడపడం నేర్పే పరికరం

లండన్, ఆగస్టు 23

హాయిగా మోటారు కారులో కూర్చుని, రోడ్లమీద నడుపుకుండానే, నడిపితే కలిగే అనుభూతులను పొందుతూ శిక్షణ పొందే పరికరాన్ని లండన్‌లో ఇటీవల చూపించారు.

ఏ మోటారు కారునైనా సరే- నడపడం నేర్చుకోడానికి యీ పరికరాన్ని వాడవచ్చు. 8. అ × 4అ॥ల తెరఒకటి మోటారు కారు ముందుంటుంది. దానిమీద రోడ్లూ, సందులూ, తంతి స్తంభాలూ, పొదలూ, చెట్లవంటివన్నీ ఉంటవి. ఆ తెరఛాయ మోటారుకారు తిరిగే ఆవరణలో పడి నిజంగా ఆ పరిసరాలలో మోటారు కారును నడుపుతున్నట్లనిపిస్తుంది.

ఛాయను ప్రసరింపచేసే యంత్రానికి మోటారుకారు "కంట్రోల్స్‌కూ" సంబంధం ఉంటుంది. రోడ్లు నమూనా అంతా గుండ్రని బిళ్లమీద ఉంటుంది. ఆ నమూనా ప్రతిబింబం తెరమీద పడుతూంటుంది. కారును నడిపేవారు "కంట్రోళ్ళను" వాడిన పద్ధతికి అనుగుణం కదులుతుంది గుండ్రటి బిళ్ళ. అంటే నిజంగా రోడ్లమీద మోటారు కారును నడుపుతున్నట్టే అనిపిస్తుంది. "కంట్రోల్" సాధనాలన్నీ నేర్పే వారి నిర్వహణలో ఉంటవి.

రోడ్డు చివరికి కారు వెళ్ళిందనుకోండి-ఓ చిన్న శబ్దం వస్తుంది మోటారుకారులో. తదనుగుణంగా కారు నడక స్తబ్దమౌతుంది. అసలు మోటారుకారు నేలమీద ఉండదు. మరమ్మతు చేసేప్పుడు కారును అమర్చే సాధనంమీద ఉంటుంది. ముందు చక్రాలను తిరుగుడు చీలలోకి దించుతారు. కనుక స్టీరింగ్‌ను ఇష్టం వచ్చినట్టు తిప్పే వీలుంటుంది. కాళ్ళు పెట్టే "పెడల్స్" మామూలుగానే ఉంటవి. కానీ, వాటి క్రింద కంట్రోల్స్ అమర్చుతారు. వాటిలో ఒకదానిని, నడిపే వ్యక్తి తొక్కినప్పుడు పెడల్ కదులుతుంది. "షాడోగ్రాఫ్" కదులుతుంది.

ఈ పరికరం సహాయంతో మోటారుకారు నడపడం సులభంగా నేర్చుకోవచ్చు. ఏ ఋతువులోనైనా నేర్చుకోవచ్చు. విద్యుచ్ఛక్తి తప్పితే ఖర్చేమీ ఉండదు. కొత్త రకం "పేపర్ క్లిప్‌లు":- యునైటెడ్ కింగ్డమ్‌లో ఒక సంస్థ కొత్త రకం "కాగితాల క్లిప్పులను" ప్రవేశపెట్టింది. కొద్ది వారాలలోనే వాటిని సప్లయి చేయవలసినదిగా పలు దేశా

కాలిబాటు

మూలం: శ్రీ కమలాకాంతపర్మ* అనువాదం: శ్రీమతి వి. రామశేషమ్మ

(గత ఆదివారపు సంచిక తరువాయి)

ఇది మామూలుగా ఎప్పుడూ జరిగేది. ఎన్నో యుగాలనుంచి ఇలా జరుగుతూనే వుంది. అయినా కూడా అందరూ ఈ విషయాన్ని మర్చిపోతారు. కళ్ళు మూసుకుపోతాయి. స్వచ్ఛమైన, పరిపూర్ణమైన సుప్రభాతంలో, ఎర్రటి అరుణ రేఖ ఒకటివచ్చి పడుతుంది. సాధన ఆసేటువంటి మంచు కరిగిపోవటం మొదలుపెడుతుంది. ప్రేమ ఆసేటువంటి అగ్ని రగుల్కొంటుంది. ఏకాంతగా ప్రశాంతగా వున్న హృదయంమీద ఎవరిదో ఒకరి నీడ పడుతుంది. మేల్కొన్నప్పుడే ఆ పలింతలు వస్తాయి. నిద్రలో తియ్యటి కలలు వస్తూ వుంటాయి. ఇంకా..... మళ్లీ కళ్ళు తెరచి చూచేటప్పటికి ఏమీ వుండదు. మళ్ళీ కొత్త కథ ప్రారంభమవుతుంది. కొత్త జీవిత యాత్ర ఆరంభమవుతుంది. ఒక కొత్త లక్ష్యం ఏర్పడుతుంది. ఈ విధంగానే ఈ ప్రపంచంలో జరుగుతూ వుంటుంది. ఇదే ఈ లోకంతీరు.

ఆత్మమీద శరీర ప్రభావములలో ముఖ్యమైనది అనుమానం. ఈ ప్రపంచంలో ప్రతిఒక్కరు మరొకరిని ప్రేమిస్తారు. ప్రతి ఒక్కరికి నా అన్నవాళ్లు ఎవరో ఒకరు వుంటారు. ఎవరో ఒకరిని ప్రేమించటం వాళ్ళచేత ప్రేమింపబడటం ఏమీ తప్పుకాదు. అలువరేటప్పుడు నేను మాత్రమే ఈ సుఖాలనుంచి ఎందుకు వంచింపబడాలి? ఇదే ప్రతి జీవియొక్క శాశ్వత సమస్య. కాని నిజం ఏమిటో తెలుసుకోవటానికి చాలా కొద్ది మంది ప్రయత్నిస్తారు. కాళ్లు వున్నవాళ్లు భూమిమీద నడుస్తారు. కాని రెక్కలు వుండి కూడా భూమిమీద నడవటం అనేది తన శక్తిని దుర్వినియోగపరచటమే.

అందరూ ప్రేమించగలుగుతారు. కాని దేవ ఆసేటి చాలా కొద్దిమంది మాత్రమే చేయగలుగుతారు. సేవచేయగలిగి వుండటం తప్పుకాదు అది [illegible] ఆశీర్వాదం. భగవంతుడు [illegible] ఒంటరిగా జీవితం గడుపుమని సృష్టించాడో, ఎవరికైతే భోగభాగ్యములు ఇవ్వలేదో సుఖ దుఃఖాల లోపాలు వంచుకోనేటందుకు కూడా ఎవరినీ ఇవ్వలేదో, మామూలు మాటలలో చెప్పాలంటే లోపులు ఎవరికైతే నిర్భాగ్యురాలు అని పిలుస్తారో, అటువంటి వాళ్ళ జీవితంలో ఒకానొక గొప్ప అభిప్రాయాన్ని ఒక మహత్తరమైనటువంటి శక్తిని వాళ్ళలో ఇమిడిపెట్టాడు. బహుశ వాళ్లు దీనిని తెలుసుకోలేకపోవచ్చు. కాని వాళ్ళలో ఆ మాహాత్మ్యంలేదు అని అనటానికి మాత్రం వీల్లేదు. ఆ గొప్పతనాన్ని మనం తెలుసుకోగలగాలి అంతే.

కాలిబాటా! భగవంతుడు ఇటువంటివాళ్ళని కొంతమందిని సృష్టిస్తాడు; నువ్వుకూడా భగవంతుని ఇటువంటి సృష్టిలో ఒక దానవు. నువ్వు ఎవరో; ఒకరికి చెందుమని నీ చావు బ్రతుకులు ఒకరికోసమేనని, ఒకరికే జీవితాన్ని అర్పించుమని భగవంతుడు నిన్ను సృష్టించలేదు. ఒక గొప్ప లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని నీ సృష్టి జరిగింది. జ్యేష్ఠమాసంలోని మండుటెండలలో ఈ చెవిలోనుంచి ఆ చెవిలోకి కొడ్తున్న-పడగాడ్పులలో, శశిర ఋతువులోని వాన జల్లులలో ఇలాగే పడుకొని వుండియీ అపార జన సమూహాన్ని ఇంటి నుంచి బయటికి; బయటనుంచి ఇంటికి చేర్చటమే నీ పని. లోక కల్యాణం కొరకై నీవు గొప్ప త్యాగం చేయవలసి వుంటుంది. నీకు నీవాళ్ళు అంటూ ఎవరూ లేరు. ఎందుకనగా, నువ్వు అందరికీ కావలసినదానివి కాబట్టి నువ్వు ఎవరిదానవూ కావు.

నేను యిప్పటి వరకూ నీతో ఏమీ చెప్పలేదు. ఎందుకనగా, నీశరీరము జాగ్రదావస్థలో వున్నప్పటికీ నీ ఆత్మ నిద్రిపోతోంది. నువ్వు ఎవరో, ఇక్కడకు ఎందుకు వచ్చావో నీకు తెలియదు. నువ్వు అందరివలె, అందరూ నడుస్తున్న మార్గాన్నే నడుద్దామనుకున్నావు. నేడు ఏకారణంచేతనైనాగాని, నీ ప్రస్తుత జీవితంమీద నీకు విసుగుపుట్టింది. నేడు నువ్వు ఈ విశాల ప్రపంచంలో అడుగు పెట్టుబోతున్నావు. ఏదో ఒక గొప్ప పనిని చేద్దామనే ఉద్దేశంతో వెడుతున్నావు. నీఆత్మ ఇప్పుడు మేల్కొంది అందువలన ఈ మాటలు చెప్పటానికి సరియైన సమయంకూడ నాకు ఇప్పుడే దొరికింది.

కాలిబాటా! నాకు నీమీద ప్రేమలేదని అనుకోవద్దుఅంతకంటె ఎక్కువ నేను నిన్ను పూజిస్తున్నాను; అయినా నా స్వార్థంకోసమని నీఆత్మోన్నతికి నేను అడ్డురాదలుచుకోలేదు. తీయని సంగీతాలాపనలో అపశృతిగా అడ్డువచ్చి దానిని కర్ణకఠోరముచేయదలచుకోలేదు. నేను ఎంతో సంతోషంతో వీడ్కోలు ఇస్తున్నాను. ఈ ప్రపంచంలో నువ్వు ఎక్కడ ఎక్కువగా ఉపయోగపడగలవనుకుంటే అక్కడికి వెళ్ళు...నీజీవితాన్ని సార్థకంచేసుకో; ఇదే నాకోరిక, ఇదే నాసందేశం, ఇదే...క్షమించాలి..... నా ఆశీర్వాదం.

ఇంకొకమాట చెప్పవలసివుంది. నా మాటు ప్రవర్తననుమర్చిపో. వీలయితే క్షమించు. నాకు కూడా హృదయం వుంది. దానిలోకూడా కోరికలుఅంటూ వున్నాయి. కాని వాటినిసేను కావాలనే తొక్కివేశాను. కళ్ళలోనికి రానియ్యలేదు. పెదిమలమీదనుంచి తుడిచివేశాను. నువ్వుచేయబోయేమహాకార్యాన్ని నేను నా కన్నీళ్ళతో ఆపదలుచుకోలేదు. కాలిబాటా నా బాధని అర్థంచేసుకోటానికి ప్రయత్నించు. ఒకవేళ అర్థంచేసుకోలేకపోతే జరిగిందంతా మర్చిపో.

ప్రపంచం నీకోసం ఎదురుచూస్తోంది. ఈ అనంతవిశ్వం నీకోసం ప్రతీక్షిస్తోంది. వెళ్ళు వెళ్ళి నీకర్తవ్యాన్ని నెరవేర్చుకో. ఈలోకం నిన్ను ఏమిచేసి నా సరే బాధపడవద్దు. మర్చిపోయి నా ఏడ్వవద్దు. నువ్వు ఎవరో, నీకర్తవ్యం ఏమిటో అంతవరకే గుర్తుపెట్టుకో వెళ్ళు. భగవంతుడు నీకు మేలు గూర్చుగాక. దోవతప్పినవారిని గమ్యస్థానానికి చేర్చు. ఇల్లు విడిచి పరదేశాలకి వెళ్ళేవారికి సహాయం చెయ్యి. బ్రతికి వున్నంతవరకు సంతోషంగా బ్రతుకు. ఎప్పుడూ ఎవరికోసం ఏడ్వవద్దు. ఇంకొకమాట.....ఒకవేళ నీకు ఎప్పుడైనా ఎవరిమీదనైనా ప్రేమ కలిగినదని తోచినట్లయితే ఆలోచనలను మనసులోనుంచి వెంటనే బయటకు నెట్టివెయ్యి. ఒకవేళ అలా చేయలేకపోయినట్లయితే అక్కడనుంచి దూరంగా-చాలాదూరంగా వెళ్ళిపో.

కాలిబాటా! శలవు! దేదీప్యమానమైనటువంటి నీభవిష్యత్తులో మనకగా వున్నటువంటి నీ గతచరిత్రను మరిచివేయి.

... ...

నువ్వు మానవహింసించింది. అర్థరాత్రి నిశీథసమయంలో దాని మాటలు ఆకాశంలో ఇప్పటికీ మారుమ్రోగుతున్నట్లుంటాయి. నేను ఏమీ మాట్లాడలేకపోయాను. అతను అన్న ఆఖరి మాటలు ఈ అర్థరాత్రిలోని శూన్యమైన అంధకారంలో పిడుగులతో నాలుగు మూలలా రాసినట్టుగా కనిపిస్తున్నాయి. "వెళ్ళు శెలవుభగవంతుడు నీకు మేలు చేయుగాక".

ఎన్నిరోజులైనదో జ్ఞాపకంలేదు గాని సుమారు ఒకయుగంగడచిపోయి వుంటుంది. అతని ఆకారం ఇప్పటికీ నా కళ్ళముందర కట్టినట్లుంటుంది. అతని మాటలు ఇప్పటికీ నా చెవులలో ప్రతిధ్వనిస్తున్నాయి.

... ...

ఇప్పుడు నేను ఒక రాజధానిలోని రాచబాటని. నా రెండువేపులచెలికత్తెలలాగ రెండు "ఫుట్ పాత్"లున్నవి. ఎండ, వానలనుంచి నన్ను రక్షించటానికి ఇరువరసల చెట్లున్నాయి. వెలుతురు నివ్వటానికి ఎలక్ట్రిక్ స్తంభాలు



పై చిత్రం:- జోధ్‌పూర్‌కు సమీపంలోని మిడుతలదండ్ల నిరోధక కేంద్రంవద్ద నిలవచేసిన మందులసంచులూ, ఇతర పరికరాలూ చిత్రంలో చూడవచ్చు. మిడతల దండ్ల ప్రమాదం సంభవించిన ప్రాంతాలకు అవిధిఅవసరమైతే తరలించబడతాయి.

క్రింది చిత్రం:- (కుడివైపు) భాగదేశంలో మిడతల బెడదను నివారించడానికి వుపయోగించే హెలికాప్టర్ సూపర్ కచ్ విమానాలు. ఈ విమానాలు నేలపైన మూడడుగుల తక్కువ ఎత్తుగూడా 60 మైళ్ళ వేగంతో ఎగిరిమందును చల్లగలవు. ఒక్కొక్క విమానం 50 గ్యాలనుల అల్‌డ్రిన్‌ను దగ్గర వుంచుకుని 20-30 నిముషాలలో 80 ఎకరాల మేర మందులను చల్లగలదు. (ఎడమవైపుచిత్రం):- మిడత పుట్టుకనుంచి పెరిగి పెద్దదయ్యేవరకూ గల వివిధ దశలను యీ చిత్రంలో చూడవచ్చును.

విశ్వకవి టాగూర్ రష్యా యాత్ర

[బి. పొతపొవస్కీ]

రవీంద్రనాథ ఠాకూర్ 1930 లో సోవియట్ యూనియను దర్శించారు. కానిఅంతకుముందుచాలకాలంక్రిందటే ఈ మహాకవీ మహర్షీ తమదేశానికి రాబోతున్నారని, సోవియటు ప్రజలు పెద్దసన్నాహాలు చేశారు. ఆయన గురించి వ్యాసాలూ, ఆయన రచనలపై సమీక్షలూ వార్తాపత్రికలలోనూ ఇతర పత్రికలలోనూ అధికంగా ప్రచురించారంభించారు. ఆయన గీతాలూ గేయాలూ అనేకతీసుకుని సోవియటు స్వరసంగీతకర్తలు స్వరకల్పన చేశారు. వాటిని మాస్కోలోనూ ఇతర ప్రదేశాలలోనూ పెద్దకచేరీలు జరిపి వినిపించారు.

సోవియటు ప్రజలతరఫున ప్రసిద్ధ సోవియటు సాహిత్య విమర్శకుడైన ఏ.వి. లునాచార్‌స్కి 1923లో రవీంద్రుని రచనలగురించి ఈ విధంగా వ్రాశారు: "రవీంద్రుని రచనలలో మనోజ్ఞతా, సూక్ష్మదర్శనమూ, యథార్థంగాఉత్కృష్టమైన భావాలూ పుష్కలముగా కానవస్తాయి. అవి ప్రపంచ సంస్కృతి నిధిలో ఒక భాగమైనాయి."

సోవియటు ప్రజలతో రవీంద్రనాథ ఠాకూర్ వ్యక్తిగత సంబంధాలు ఈశతాబ్దిమూడోదశాబ్దంలోనే ఏర్పడినాయి. 1925లో రష్యను వైజ్ఞానిక పరిషత్తు ద్వి శతాబ్ద వార్షికోత్సవాలకుఆహ్వానించిన అయిదుగురు ప్రముఖ భారతీయ సాహిత్యవేత్తలలో ఆయనొకరు. ఈ ఆహ్వానానికి జవాబుగా ఆయన ఇలావ్రాశారు: "ఆహ్వానానికి నా కృతజ్ఞతావందనాలు; ఉత్సవాలకు రావడానికి ప్రయత్నిస్తాను" కాని అప్పుడు అనారోగ్యం వల్ల ఆయన సోవియటు యూనియనుకి రాలేకపోయినారు.

తరువాతి సంవత్సరం రవీంద్రనాథ ఠాగూర్ యూరపుపర్యటిశారు. ఈ మాటుకూడా అనారోగ్యంవల్ల సోవియటు ఆహ్వానాన్ని వినియోగించుకోలేక పోయినారు. అయితే సోవియటు యూనియనుకావాలని ఎంతో ఆశపడ్డారు. "సోవియటు యూనియనును చూచి మరీ చనిపోవాలని నాకోరిక" అన్నారు కవి.

చివరికి 1930 సెప్టెంబరు 11వ తేదీని రవీంద్రనాథ ఠాకూర్ సోవియటు యూనియను విచ్చేశారు. ఆయనతోపాటు ఆయన సోదరుని కుమారుడు సౌమ్యేంద్రనాథ ఠాకూర్ ఆయన ఆంతరంగిక కార్యదర్శులైన ఆర్యం విలియమ్స్, అమియ చక్రవర్తి ఆయన వైద్యుడు హారీ టింబర్, ప్రసిద్ధ వైజ్ఞానిక శాస్త్రవేత్త కుమారైతో అయిన మార్గోఐన్ స్టీన్ కూడావచ్చారు. సోవియటు రచయితలసమాఖ్యమాస్కో క్లబ్బులో ఆయన ఉపన్యసిస్తూ, రష్యన్ సంస్కృతి ప్రతినిధులను కలుసుకొన్నందుకు ఆనందిస్తున్నానని చెప్పారు. సోవియటు భూమిలో సంస్కృతి సమస్యలను ఎలా పరిష్కరించారో, ఇంకా ఎలాగ పరిష్కరిస్తున్నారో తెలుసుకోడానికి వచ్చానని చెప్పారు.

"మొట్టమొదటిసారిగా మీరు సర్వప్రజానీకానికి విద్యనభ్యసించే అవకాశంకల్పించి, వారికోసం మీ పాఠశాలలు, రంగస్థలాలు, పురావస్తు ప్రదర్శనాలయాల తలుపులు తెరిచివేశారని చూసేసరికి నాకుపరమానందమయింది" అన్నారు రవీంద్రనాథ ఠాకూర్. "శ్రమతో అనుబంధంకలిగిన స్వతంత్ర మానవుని సృష్టించాలని నేను కలలు కంటున్నాను. నేటినాగరికత అసహజ తత్వాలతోనూ రోగాలతోనూ నిండి ఉంది దీనికి చికిత్స అవసరం. మీ ఆదర్శం నాకలకునన్ని హితంగావచ్చిందని, నాకు విశ్వాసం కలిగింది" అన్నారు. రచయితల నుద్దేశించి ఇలా చెప్పారు" కల్పనాశక్తిగల విశిష్టవ్యక్తిత్వాన్ని రూపొందించడంలో ఒంటరిగానేను చేయలేని పనిని మీరు నిర్వర్తిస్తున్నారు. మానవ జాతికి మీరు చేస్తున్న మహోపకారం ఇందులోనే ఉన్నది."

రవీంద్రులు సోవియటు యూనియనులో రెండువారాలుమాత్రమే ఉండగలిగారు. అనారోగ్యస్థితివల్ల ఈ దేశంలో ఆయన ప్రయాణాలు బాగా తగ్గించుకోవలసి వచ్చింది. అయినా సోవియటు యూనియనులో ఆయన కొద్దిరోజులు మాత్రమే ఉన్నప్పటికీ, సోవియటు రైతులు, కార్మికులు, రచయితలు, కళాకారులు, విజ్ఞానశాస్త్రవేత్తలు విద్యావేత్తలు నటకులు అనేకమందిని కలుసుకొని మాట్లాడారు. విద్యార్థులూ బాలబాలికలమధ్య కొంత గడిపారు.

ఈసమావేశాలలో అనేకమనోహర ఘట్టాలున్నాయి. ఉదాహరణకు యువజనాత్సాహికుల సంఘాలను కలుసుకున్న సమయంలోనే ఒకసారి ఆయన "జనగణమన" అనే గీతం వినిపించారు. అది ఈనాడు స్వతంత్ర భారత జాతీయగీతం అయింది. ఆర్థిక సాంస్కృతిక నిర్మాణ కృషిలో సోవియటు యూనియను సాధించిన కార్యాలుచూసి ఎంతో మెచ్చుకొంటున్నట్లు, కవీశ్వరులు అనేక ప్రసంగాలలో వ్యక్తంచేశారు.

రవీంద్రులు మాస్కోలో ఉన్న సమయంలోనే ఆయన చిత్రాల ప్రదర్శనం జరిగింది. ప్రజలు వాటిని చూశారు ప్రదర్శనం జయప్రదంగా జరిగింది. ఇందుకు కృతజ్ఞతా సూచకంగా సోవియటు కళాకారులు ఆయనకి చలువరాయితో చక్కగా చెక్కివలియొ టాల్‌స్టాయ్ ముఖ ప్రతిమ బహూకరించారు.

రవీంద్రనాథ ఠాకూర్ సోవియటు యూనియను సందర్శనంగురించి పత్రికలు విస్తారం వార్తలుప్రచురించాయి. న్యూయార్క్ హెరాల్డు ట్రిబ్యూన్, న్యూయార్కు టైమ్స్‌మొదలైన విదేశ పత్రికల విలేఖరులకు ఇచ్చినఇంటర్వ్యూలలోసోవియటు యూనియనుపట్ల తమ వైఖరిని ఆయన స్పష్టంగా తెలియపరచారు. వీటిని అపత్రికలు "ఠాకూర్ రష్యనుల మిత్రుడు" అనీ, "రష్యా భారతదేశాలు" అనీ, ఇటువంటి శీర్షికలతో ప్రచురించాయి. ఆతరువాత త్వరలోనే సోవియటు యూనియను గురించి రవీంద్రనాథ ఠాకూర్‌కి కలిగిన అభిప్రాయాలను, సింహళం, డచ్ఈస్ట్ ఇండీస్, న్యూజీలాండు, ఆస్ట్రేలియాల పత్రికలు ప్రచురించాయి.

ఠాకూర్ తిరిగి స్వదేశంచేరేలోపుగానే తమ కుటుంబీకులకూ, మిత్రులకూ-కుమారుడు రవీంద్రనాథ ఠాకూర్‌కి, కోడలు ప్రతిమాదేవికి, చిత్రకారుడు నందిలాల్ బోస్‌కి, ఇతరులకి అనేక లేఖలు వ్రాశారు. ఇవి అతిముఖ్యమైనవనీ అర్థవంతమైనవనీ భావించి ఆమిత్రులు ఈ లేఖలను "ప్రవాసి" అనే బెంగాలీ పత్రికలో ప్రచురించారు. ఆతరువాత వీనినే పుస్తకాలుగా ప్రచురించారు. ఇదే నాకోరిక, ఇదే నాసందేశం, ఇదే...క్షమించాలి..... నా ఆశీర్వాదం.

ఇంకొకమాట చెప్పవలసివుంది. నా మాటు ప్రవర్తననుమర్చిపో. వీలయితే క్షమించు. నాకు కూడా హృదయం వుంది. దానిలోకూడా కోరికలుఅంటూ వున్నాయి. కాని వాటినిసేను కావాలనే తొక్కివేశాను. కళ్ళలోనికి రానియ్యలేదు. పెదిమలమీదనుంచి తుడిచివేశాను. నువ్వుచేయబోయేమహాకార్యాన్ని నేను నా కన్నీళ్ళతో ఆపదలుచుకోలేదు. కాలిబాటా నా బాధని అర్థంచేసుకోటానికి ప్రయత్నించు. ఒకవేళ అర్థంచేసుకోలేకపోతే జరిగిందంతా మర్చిపో.

ప్రపంచం నీకోసం ఎదురుచూస్తోంది. ఈ అనంతవిశ్వం నీకోసం ప్రతీక్షిస్తోంది. వెళ్ళు వెళ్ళి నీకర్తవ్యాన్ని నెరవేర్చుకో. ఈలోకం నిన్ను ఏమిచేసి నా సరే బాధపడవద్దు. మర్చిపోయి నా ఏడ్వవద్దు. నువ్వు ఎవరో, నీకర్తవ్యం ఏమిటో అంతవరకే గుర్తుపెట్టుకో వెళ్ళు. భగవంతుడు నీకు మేలు గూర్చుగాక. దోవతప్పినవారిని గమ్యస్థానానికి చేర్చు. ఇల్లు విడిచి పరదేశాలకి వెళ్ళేవారికి సహాయం చెయ్యి. బ్రతికి వున్నంతవరకు సంతోషంగా బ్రతుకు. ఎప్పుడూ ఎవరికోసం ఏడ్వవద్దు. ఇంకొకమాట.....ఒకవేళ నీకు ఎప్పుడైనా ఎవరిమీదనైనా ప్రేమ కలిగినదని తోచినట్లయితే ఆలోచనలను మనసులోనుంచి వెంటనే బయటకు నెట్టివెయ్యి. ఒకవేళ అలా చేయలేకపోయినట్లయితే అక్కడనుంచి దూరంగా-చాలాదూరంగా వెళ్ళిపో.

కాలిబాటా! శలవు! దేదీప్యమానమైనటువంటి నీభవిష్యత్తులో మనకగా వున్నటువంటి నీ గతచరిత్రను మరిచివేయి.

... ...

నువ్వు మానవహింసించింది. అర్థరాత్రి నిశీథసమయంలో దాని మాటలు ఆకాశంలో ఇప్పటికీ మారుమ్రోగుతున్నట్లుంటాయి. నేను ఏమీ మాట్లాడలేకపోయాను. అతను అన్న ఆఖరి మాటలు ఈ అర్థరాత్రిలోని శూన్యమైన అంధకారంలో పిడుగులతో నాలుగు మూలలా రాసినట్టుగా కనిపిస్తున్నాయి. "వెళ్ళు శెలవుభగవంతుడు నీకు మేలు చేయుగాక".

ఎన్నిరోజులైనదో జ్ఞాపకంలేదు గాని సుమారు ఒకయుగంగడచిపోయి వుంటుంది. అతని ఆకారం ఇప్పటికీ నా కళ్ళముందర కట్టినట్లుంటుంది. అతని మాటలు ఇప్పటికీ నా చెవులలో ప్రతిధ్వనిస్తున్నాయి.

... ...

ఇప్పుడు నేను ఒక రాజధానిలోని రాచబాటని. నా రెండువేపులచెలికత్తెలలాగ రెండు "ఫుట్ పాత్"లున్నవి. ఎండ, వానలనుంచి నన్ను రక్షించటానికి ఇరువరసల చెట్లున్నాయి. వెలుతురు నివ్వటానికి ఎలక్ట్రిక్ స్తంభాలు

భారతీయ నృత్య ప్రదర్శనల పట్ల శ్రద్ధాసక్తులు

నర్తకి ఇంద్రాణి రహమాన్ సంతృప్తి

న్యూయార్కు, ఆగస్టు 23

ఇతర సంస్కృతుల యెడ అమెరికన్లకుగల అత్యంత శ్రద్ధాసక్తుల ఫలితంగా తన ప్రస్తుత అమెరికా పర్యటన ఎంతో విజయవంతమయిందని భారతీయ నర్తకి ఇంద్రాణి తెలియజేసింది. భారత ప్రభుత్వ ఆధ్వర్యాన ఆమె అమెరికా సందర్శిస్తున్నది.

సోమవారం మొదలు గురువారం వరకూ ఇక్కడి బార్బిజాన్-ప్లాజా థియేటర్‌లో నాలుగు నాట్య ప్రదర్శనలు ఇస్తున్న ఈ భారతీయ నర్తకి ఒక ఇంటర్వ్యూలో అమెరికాలో తన నాట్య ప్రదర్శనలను గురించి చెప్పింది.

"మేసచుసెట్సులో జరిగిన జాకబ్స్ పిల్లో డ్యాన్స్, ఫెస్టివల్‌లోనూ, షికాగోలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలోనూ మా బృందం నాట్య ప్రదర్శనలు జరిపింది. అమెరికన్లు మాటిని ఎంతో శ్లాఘించారు" అన్నదామె.

తాను అమెరికా చేరకముందు తన స్నేహితులు "ప్రదర్శనలు క్లుప్తంగానూ, ఆకర్షణీయంగా, కన్నుల పండువుగా ఉండే రంగాలంకరణ, దుస్తులతో" ఉండాలని సలహా ఇచ్చారనీ, ఆ హంగామా, కళ్లు జిగేల్‌మనే లైటింగు పద్ధతులు ఏమీలేకుండా జరిపిన తన నృత్యాలను అమెరికన్ ప్రేక్షకులు ఎంతో మెచ్చుకొన్నందుకు తానూ "ఆశ్చర్యానంద భరితురాలనయి" నానని ఇంద్రాణీ అన్నది.

సామాన్య జనరంజకంగా ఉండాలనే అభిలాషతో కళా స్థాయి తగ్గించుకోలేదనీ, తన కళా చిత్యాన్ని అమెరికన్ ప్రజలు ఎంతో శ్లాఘించారని అన్నదామె.

ముగ్గురు పురుష నర్తకులు, ముగ్గురు సంగీత విద్వాంసులుగల తన బృందం షికాగో నగరం చేరగానే తొలుదొల్త "గాబరాపడి" పోయామని అన్నది.

"షికాగో ప్రేక్షక సమూహాన్ని, బ్రహ్మాండమైన ఆ రంగస్థలాన్ని చూచినప్పుడు మా ప్రదర్శనకు అవజయం తప్పదనుకున్నాం. మా నాట్య ప్రదర్శనాన్ని కాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ బాస్టన్ లాంటి సాంస్కృతిక మహా నగరాలలో మెచ్చుకొంటాగని మాకు తెలుసు. కాని షికాగో నగరంలో అట్లా జరుగుతుందనుకోలేదు.

"షికాగో ప్రజలు శ్లాఘించిన రీతి మాకు ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, సంతృప్తిని కలిగించింది. భారతీయ నృత్య, సంగీతాలను అమెరికన్ ప్రేక్షకులు కొద్ది నిమిషాలసేపే ఆనందించగలరని కొందరు మాతో చెప్పారు కాని మా కార్యక్రమం తక్కువసేపే జరిగినందుకు కొందరు ప్రేక్షకులు నిరాశ చెందారు. మరికొన్ని నృత్యాలు చూపించమని కోరారు.

"వివిధ స్థాయిల అమెరికన్లు విదేశాల సంస్కృతుల పట్ల అత్యంత శ్రద్ధాసక్తులు కలిగి ఉన్నట్లు గ్రహించాను. అది బాగా ద్యోతకమవుతున్నది. అని మాకెంతో సహాయంగా ఉంటుంది" అన్నదామె.

ముగ్గురు పురుష నర్తకులు, ముగ్గురు సంగీత విద్వాంసులుగల తన బృందం షికాగో నగరం చేరగానే తొలుదొల్త "గాబరాపడి" పోయామని అన్నది.

"షికాగో ప్రేక్షక సమూహాన్ని, బ్రహ్మాండమైన ఆ రంగస్థలాన్ని చూచినప్పుడు మా ప్రదర్శనకు అవజయం తప్పదనుకున్నాం. మా నాట్య ప్రదర్శనాన్ని కాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్ బాస్టన్ లాంటి సాంస్కృతిక మహా నగరాలలో మెచ్చుకొంటాగని మాకు తెలుసు. కాని షికాగో నగరంలో అట్లా జరుగుతుందనుకోలేదు.

"షికాగో ప్రజలు శ్లాఘించిన రీతి మాకు ఎంతో ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని, సంతృప్తిని కలిగించింది. భారతీయ నృత్య, సంగీతాలను అమెరికన్ ప్రేక్షకులు కొద్ది నిమిషాలసేపే ఆనందించగలరని కొందరు మాతో చెప్పారు కాని మా కార్యక్రమం తక్కువసేపే జరిగినందుకు కొందరు ప్రేక్షకులు నిరాశ చెందారు. మరికొన్ని నృత్యాలు చూపించమని కోరారు.

"వివిధ స్థాయిల అమెరికన్లు విదేశాల సంస్కృతుల పట్ల అత్యంత శ్రద్ధాసక్తులు కలిగి ఉన్నట్లు గ్రహించాను. అది బాగా ద్యోతకమవుతున్నది. అని మాకెంతో సహాయంగా ఉంటుంది" అన్నదామె.

"రుషియార్ చతీ" (రష్యా లేఖలు) అనే పేరుతో బెంగాలీ పుస్తకము ప్రకటించారు.

రవీంద్రనాథఠాకూర్ ఈలేఖలను ప్రచురించడం ఎంతో ప్రధానవిషయం. సోవియటు యూనియనులో యదార్థాలగురించి అనేకుల కళ్లుతెరిచి, ఆ దేశంలో ఏంజరుగుతున్నదో, ఎలాటి గొప్పపరిణామాలు వస్తున్నవో తెలియపరచడానికి ఇవి ఎంతైనా తోడ్పడ్డాయి.

దక్షిణ ప్రాంతంలో వంద పైచిల్కు కంపెనీల నమోదు

జూన్ 30 తో అంతమైన మూడు నెలల్లో కంపెనీల వ్యవహారాలు

మద్రాసు, ఆగస్టు 23

1960 జూన్ 30 వ తేదీతో అంతమైన పాదంలో ఆంధ్రప్రదేశ్, కేరళ, మద్రాసు, మైసూరు రాష్ట్రాలతో కూడిన దక్షిణ ప్రాంతంలో మొత్తం రూ. 1578.52 లక్షల అనుమతించిన మూల ధనంతో 101 కొత్త కంపెనీలు నమోదు అయినాయి. వీటిలో 81 మద్రాసులోను, కేరళ, మైసూరు రాష్ట్రాలలో చెరి ఏడు, ఆంధ్రప్రదేశ్‌లో 6 కంపెనీలు రిజిస్టరు అయినాయి. కొత్తగా ఏర్పాటైన కంపెనీలలో నాలుగు పబ్లిక్ కంపెనీలు ఇవన్నీ మద్రాసులోనే నమోదు అయినాయి. వీటి అనుమతించిన మొత్తం మూలధనం రూ. 1200.50 లక్షలు. కాగా కొత్తగా నమోదు అయిన ప్రైవేటు కంపెనీల సంఖ్య 96 వీటి అనుమతించిన మొత్తం మూలధనం రూ. 378.02 లక్షలు. తక్కిన ఒక కంపెనీ గ్యారంటీ కంపెనీ మద్రాసు రాష్ట్రంలో ఏర్పాటైన కొత్త కంపెనీలలో ఎప్పటివలెనే రవాణా సర్వీసులకు సంబంధించినవే ఎక్కువఉన్నాయి; ఇక్కడ కొత్తగా రిజిస్టరు అయిన ఇలాంటి కంపెనీల సంఖ్య 43.

కంపెనీల చెల్లించిన మూలధనం రూ. 993.65 లక్షలు పెరిగింది. పింగాణీ సామాను, రాతి గొట్టాలు, చక్రాలు, రిమ్ములు, కాగితం, కాగితపు అట్టలు తయారుచేయడానికి మద్రాసు రాష్ట్రంలో తలా రు.1కోటి అనుమతించిన పెట్టుబడితో మూడు కంపెనీలు, రూ. 10 కోట్ల అనుమతించిన మూల ధనంతో ఒక కంపెనీ ఏర్పాటైనాయి. ఇదిగాక రూ. 50 లక్షల అనుమతించిన మూలధనంతో మద్రాసు రాష్ట్రంలో గాజు పలకలు, గాజు సామాన్ల తయారీకి ఒక కంపెనీ మైసూరులో చిన్నతరహా పరిశ్రమలను పెంపొందించడానికి రూ. 10 లక్షల అనుమతించిన మూలధనంతో ఒక ప్రభుత్వ కంపెనీ ఏర్పాటైనాయి.

సమీక్షా కాలంలో కేరళలోని ఒక విదేశీ కంపెనీ, మద్రాసు రాష్ట్రంలోని ఒక భవన నిర్మాణపు కంపెనీ మైసూరు రాష్ట్రానికి తమ శాఖాలయాలను బదిలీ చేసుకున్నాయి.

మొత్తం రూ. 14.63 లక్షలు చెల్లించిన మూలధనంగల 82 కంపెనీలు సమీక్షా కాలంలో పనిచేయడం చాలించినందున వాటిని కంపెనీల రిజిస్టరునుండి తొలగించడం జరిగింది. మొత్తం రూ. 53.86 లక్షల చెల్లించిన మూలధనంగల 18 కంపెనీలు లిక్విడేటు అయినాయి. ఆదేకాలంలో ముఖ్యంగా, వార్షిక సర్వసభ్య సమావేశాలు జరిపి, వార్షిక నివేదికలను, ఆయవ్యయ పత్రాలను దాఖలు చేయనందుకు కొన్ని కంపెనీలమీద, వాటి ఆఫీసర్లమీద, 90 ప్రాసిక్యూషన్లు ప్రారంభించడం జరిగింది. సమీక్షా కాలంలో 165 కేసులను పరిష్కరించారు. 157 కేసులలో ముద్దాయిలకు శిక్షలు వేయడం, తక్కిన కేసులలో ముద్దాయిలను విడిచిపెట్టడం జరిగింది. వేసిన జరిమానాల మొత్తం రూ. 25,574.

భారతదేశ వ్యాప్తంగానూ, ఐరోపాలోనూ, అనేక దేశాల్లోనూ అనేక నాట్య ప్రదర్శనలు ఇచ్చింది.

భారతీయ నాటకాలనూ, సంగీత రూపకాలనూ, అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో ఇక్కడి అమెరికన్లు, భారతీయులు కొందరు సమష్టిగా స్థాపించిన ఈస్టు ఆసోసియేషన్ ఆధ్వర్యాన న్యూయార్కులో ఇంద్రాణి నృత్యాలు ఏర్పాటు చేయబడినవి.

జూన్ మాసాంతంలో అమెరికా చేరిన ఇంద్రాణి భారత ప్రభుత్వ ప్రయాణపు గ్రాంటు (అమెరికా సందర్శించేటందుకు) పొందిన ప్రథమ భారతీయ నర్తకి. ఆమె బృందం ఎక్కువ ప్రదర్శనలు ఇచ్చేటందుకు వీలుగా, ఈస్టు ఆసోసియేషన్ థియేటర్ శాఖవారు ఈమె కచేరీలు నిర్వహించాలనుకొంటున్నారు.

న్యూయార్కు ప్రదర్శనల అనంతరం ఈ నాట్యబృందం బ్రిటిష్ పశ్చిమ ఇండియా దీవుల సందర్శించి పోర్టు ఆఫ్ స్పెయిన్, ట్రినిడాడ్ నగరాల్లో ప్రదర్శనలు ఇచ్చే ఏర్పాటు తాత్కాలికంగా చేయబడింది. సూరిమామ్, జమైకా, బ్రిటిష్ గయానాల్లో నాట్య ప్రదర్శనలు జరిగే యోచనలు కూడా జరుగుతున్నవి.

రైల్వేలలో భారతదేశపు తొలి "ఎస్కలేటరు" ఏర్పాటు

అమృతసర్ కార్ఖానాలో తయారీ

న్యూఢిల్లీ, ఆగస్టు 23

భారతదేశపు తొలి "ఎస్కలేటర్" ను ఢిల్లీ మెయిన్ స్టేషన్ వద

మాలీ ఫెడరేషన్ విచ్ఛిత్తి సమస్య

భద్రతా సంఘం చర్చించాలని మోడిబోకీటా ప్రకటన

మాస్కో, ఆగస్టు 23

మాలీ ఫెడరేషన్‌లోని సెనెగల్ స్వాతంత్ర్యం ప్రకటించిన పిమ్మట ఏర్పడిన పరిస్థితిపై భద్రతా సంఘం తక్షణం సమావేశమై చర్చించాలని మాలీ మాలీ ఫెడరేషన్ ప్రధాని మోడిబోకీటా నిన్న ఒక ప్రకటనచేసినట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది.

మోడిబోకీటాను సెనెగల్ సేనలు మొన్న గృహ నిర్బంధం నుండి విడుదల చేశాయి.

ఐక్యరాజ్య సమితి సహాయానికోరుతూ ఫెడరల్ ప్రభుత్వం విపత్కర పరిస్థితిని ప్రకటించినట్లు కూడా తెలుస్తున్నది.

ఈ విషయం గినియా అధ్యక్షుడు సెకూటోరేకు సూడాన్ ప్రభుత్వం అందజేసిన నోట్ ద్వారా వెల్లడైంది.

4 వ సంయుక్త వారము.
శ్రీకృష్ణసాయి ఫిలిమ్స్ వారి
వీరజగ్గడు (తెలుగు)
కమల్
హైద్రాబాద్.
చిత్రా
సికింద్రాబాద్.
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
మరియు లక్ష్మీ - వరంగల్.
26-8-60 నుండి:
భారత్ - మహబూబ్‌నగర్.
తీరంధాత్ - కరీంనగర్.
తదుపరి మార్పు:
ప్రభాత్ - నిజామాబాద్.
నవాజ్ - ఖమ్మం.
—పూర్ణా విడుదల.

8 వ సంయుక్త వారము
కడుపుబ్బ నవ్వించు కమ్మని హాస్యరస చిత్రము.
వర్గ పిక్చర్స్
దేవాంతకుడు
(తెలుగు)
తా॥ ఎస్. టి. రామారావు, యస్. వి. రంగారావు, కృష్ణకుమారి.
దర్శకత్వం: సి. పుల్లయ్య.
దీపక్
హైద్రాబాద్
మినర్వా
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన్సుబుకింగ్ మరియుమార్కండేయ-వరంగల్
అశోక్ - నిజామాబాద్.
—ఈస్టు ఇండియా రిలీజ్.

4 వ విజయవంతమైన సంయుక్త వారం!
పక్షిరాజా వారి
విమల
సాగర్ అజంతా
2 ఆటలు: 6-00, 9-30
రాజరాజేశ్వరి-వరంగల్
ఉన్నత తరగతులకు ఎడ్వాన్స్ బుకింగ్ కలదు.
—ఛత్రియా రిలీజ్.
(Trupix)

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

406.4 మీ (740 కిలోసై)

గురువారం, ఆగస్టు 25

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ6-40 భక్తిరంజని, 7-00 తె-వా 7-15 విజయవాడ వలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15హిం-వా 8-30 ఇండియన్ మార్కెట్ ట్యూన్స్. 8-35 హిందూస్థానీ సంగీత పరిచయం 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము శ్రోతల రాజ్యములో కార్మికుల పాత్రి ప్రసంగము కె. సత్యనారాయణ మూర్తి, విజ్ఞాన తరంగిణి, సినీ గీతి, 1-00 స్త్రీసంసార్ (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 1-50 తె-వా, 2-00 కమలా దేవి ధన్‌శ్రీ: ఖయాల్, 2-10 ఉ-వా, 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 మాధ్యమిక పాఠశాలలకు విజయవాడనుండిరిలే, 4-15ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 కథానిక (ఉర్దూ). 7-30 రాష్ట్రాభివృద్ధి గోష్ఠి, 7-45 రాగం, తానం, పల్లవి 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 విరామ సంగీతం, 8-45 కమలాదేవి ధన్‌శ్రీ: ఖయాల్, 9-00ఆం-వా, 9-15ఉ-వా 9-30 ప్రకటింపబడును. 10-00 ఎల్. రాయన్న:క్లారినెట్, 10-10 కమలా దేవి ధన్‌శ్రీ:ఖయాల్, 10-30వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

49.1 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎవలె, 1-00 పి. చెల్లప్ప, 1-30 హైద్రాబాద్ ఎవలె, 2-10 కమలా దేవి ధన్‌శ్రీ: ఖయాల్, 2-20 పి చెల్లప్ప 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైద్రాబాద్ ఎవలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎవలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 హైద్రాబాద్ ఎవలె, 9-00 ఆం-వా, 9-15 లలిత్ సంగీత్: మల్లాది అన్నపూర్ణ, 9-30 హైద్రాబాద్ ఎవలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, దేశభక్తిగీతం 6-40 భక్తిరంజని-దేవీస్తుతికీర్తనలు, 7-00 తె-వా, 7-15 సుందరపల్లి సూర్యనారాయణ మూర్తి: క్లారినెట్, 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే) 1-00 సుందరపల్లి సూర్యనారాయణ మూర్తి:క్లారినెట్, 1-30 రేడియో కళాశాల దూతీబాయ్స్ హాల్ - రూపకము, (4) రేడియో అనుసరణ: ఎమ్. సూర్యకాంత, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 వయొలిన్: నిలయ విద్వాంసుడు, 3-45 మాధ్యమిక పాఠశాలలకు, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, చెలియా శ్రీరామచంద్రునికీర్తన వృత్తివిద్యలు నిరుద్యోగ పరిష్కారము ప్రసంగము డి. వెంకటస్వామినాయుడు, పురాణ కాలక్షేపము, వార్తావాహిని, ప్రకటనలు, ధరలు, వాతావరణము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, విశేషాలేమిటి? చేయంగలవిన్నపాలు, 7-30 హైదరాబాదు ఎవలె. 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాస్ నుండి రిలే), 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం: 9-30 రామనాటకం యక్షగానం, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యోత్సవాలు

తా॥ నల్లగొండ

15 ఆగస్టు 1960 నాడు ఉదయము గం॥ 6 ప్రభాత్‌ఫేరీ పాఠశాల నుండి బాలురచేతిని గ్రామము పూర్తిగాతిరిగి సరియగు (8) ఎనిమిది గంటలకుపాఠశాల ముందు జండా వందనము చేయనయినది. తర్వాత ఉపాధ్యాయులందరు 15 ఆగస్టు స్వాతంత్ర్య దినమునుగురించి ఉపన్యసించిరి. తరువాత బాలురకు మిఠాయి పంచిపెట్టనైనది.

సాయంకాలము పాఠశాల వైపు నుండి ఆటలపోటీలు జరిగినవి. బహుమానములు ప్రధాన ఉపాధ్యాయులు పంచిపెట్టిరి. టీసీటివిందుతో సమావేశము పూర్తియయ్యెను.

సిరిసిల్ల

సిరిసిల్ల గుమస్తా సంఘ కార్యాలయములో సంఘ కార్యదర్శి శ్రీ కొండ శంకరయ్యగారిచే ఉదయము 7.30 గం॥ జాతీయ పతాక ఆవిష్కరణ జరుపబడినది. తర్వాత సంఘ అధ్యక్షులు శ్రీ నాగుల నర్సప్పగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. శ్రీ కొండ శంకరయ్య శ్రీ మోరరాజ మల్లు శ్రీ చిలుక దత్తు శ్రీ చేతి గోవిందుగారలు ఉపన్యసించిరి.

బుద్ధవరము (వనపర్తి)

బుద్ధవరం గ్రామములో భారత స్వాతంత్ర్య త్రయోదశ వార్షికోత్సవాలు వైభవముగా జరిగినవి. ఈ క్రింది కార్యక్రమములు ఆరోజు అమితోత్సాహముతో జరుపబడినవి.

ఉదయం 6 గం॥కు పాఠశాల బాలురు గ్రామస్థులకలసి ప్రభాతఫేరి 7 గం॥ ఝుండావందనము జూనియర్ బేసిక్ ప్రాథమికపాఠశాల ఆవరణలో (తుపాకి ప్రేలుళ్లతో) ప్రారంభము; ఉ॥ 7-30 గం॥ బహిరంగ సభ ఇందు శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సంగయ్యగారు, శ్రీ డి. నరహరి రావు గారు, శ్రీ డి. వి. లక్ష్మణరావు పట్వారిగారు ఉపన్యసించిరి.

మధ్యాహ్నం 3 గం॥ శ్రీ ఎ. సంగయ్య, ప్రధానోపాధ్యాయులవారి అధ్యక్షతన స్కూలు బాలురచే క్రీడలు వేడుకలు నిర్వహింపబడినవి.

నల్లగొండ యువజన కాంగ్రెస్ కమిటీ

15 ఆగస్టు ఉదయం 6 గంటలకు తాలూకా యువజన కాంగ్రెసు కార్యాలయ ఆవరణలో జాతీయ జండాను శ్రీ మంచాళపు శంకరయ్య నల్లగొండ మునిసిపాసిటీ అధ్యక్షులవారు ఎగురవేశారు.

ఉదయం 8 గంటలకు తులసినగరులో తాలూకా యువజనకాంగ్రెసు కార్యదర్శియగు పెదబాలయ్యగారు జాతీయ జండాను ప్రతిష్ఠించారు.

సాయంత్రం 8 గంటలకు ప్రేమ్ టాకీస్ మైదానంలో తాలూకా యువజన కాంగ్రెసు ఆధ్వర్యాన బహిరంగసభ ఏర్పాటు చేయనైనది.

సభకు శ్రీ కంచనపల్లి పెదవెంకట్రామరావుగారు అధ్యక్షత వహించారు సభకు శ్రీ జి ఎస్. రెడ్డి జిల్లా పరిషత్తు అధ్యక్షులుగారు ప్రారంభోత్సవం చేశారు. సభలో శ్రీ డా॥ ఎం.వి గుప్తగారు, శ్రీ నామ వెంకులు జి.పి. మెంబర్, శ్రీ బిందాఖిన్ దాస్ ఎం. సి. సి. మెంబర్, శ్రీ సోమావరపు ముత్తయ్య ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులుగార్లుమాట్లాడినారు

సిద్దిపేట

సిద్దిపేటమండలి కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ పి. ప్రతాపరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జండా వందనమును గావించిరి. పతాకమును గురించి కొన్ని ఉపన్యాసాలు జరిగిన తరువాత బాలబాలికలకు మిఠాయి పంచబడినది.

పీపలపహాడు

15 ఆగస్టు ఉదయము బాలబాలికలచే వాద్యములతో ప్రభాతఫేరీగా మించి స్కూలు ఆవరణమందు పతాకారోహణ గ్రామ పంచాయతీ అధ్యక్షునిచే గావింపబడెను. ప్రధానోపాధ్యాయునిచే పిల్లలకు కొబ్బరి, బెల్లము పంచిపెడెను తదుపరి గ్రామ పంచాయతీ కార్యాలయము ఎదుట పతాకోత్సవము గావింపబడెను.

పొన్నాల గ్రామము

ది 15-8-60 ఉదయము 9-30 గంటలకు శ్రీ భట్టు నారాయణరాజు గారు స్వాతంత్ర్య పతాకను ఎగురవేసిరి. తదుపరి పంచాయత్‌ల ఆఫీసులవద్ద (ఉప సర్‌పంచ్ శ్రీ వడ్ల భూషణముగారు పతాకాన్ని ఎగురవేసిరి) పాఠశాల ఆవరణలో పతాకాన్ని శ్రీ పి రామకిష్టారెడ్డి (పంచాయతి కార్యదర్శి) ఎగురవేసిరి. శ్రీ పి. ప్రతాపరెడ్డి పంచాయత్ సర్‌పంచ్ శ్రీ ఆవాల శంకరయ్యగార్లు ఉపన్యాసాలు గావించిరి. తదుపరి ఊరేగింపు జరిగినది. బాలబాలికలకు మిఠాయి పంచబడినది.

ఆదుర్రు

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తాలూకా ఆదుర్రు గ్రామములో త్రయోదశ స్వాతంత్ర్య వార్షికమహోత్సవంనాడు పంచాయతీబోర్డు కార్యాలయమువద్ద కార్యాలయ అధ్యక్షులగు శ్రీ నూకల దక్షిణామూర్తిచే జండా ప్రతిష్ఠాపన గావింపబడినది. స్వాతంత్ర్య సమరవీరుల చిత్రపటాలకు పుష్పమాలాలంకృతులజేసి, జయజయనినాదాలతో, మంగళ వాద్యములతో గ్రామ పెద్దలు, పాఠశాలల బాలబాలికలు ఊరేగింపు జరిపిరి. శ్రీ ఇరుకు రెడ్డెయ్య ప్రసంగించిరి. పిల్లలకు మిఠాయి పంచబడినది.

మంచిర్యాల

15 ఆగస్టు స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమము హైస్కూలు విద్యార్థులచే ప్రారంభింపబడినది. జండా వందనము గం॥ 6-30 లకు గోసేవా మండలిలో శ్రీ గుండా రాములు (మండల కాంగ్రెస్ కార్యదర్శి) చేతనూ, గం॥ 8.05 లకు హైస్కూలులో శ్రీ ఎస్. ఎల్. కాంతం మునిసిపల్ అధ్యక్షులుగారిచేతనూ గం॥ 8-15 లకు గాంధీపార్కులో శ్రీ జి. గంగారెడ్డి గారిచేతనూ, గాంధీచౌక్‌లో శ్రీ కె వి. రమణయ్యచేతనూ, మండలి కాంగ్రెస్ కార్యాలయములో శ్రీ బి. ఎస్. శర్మగారిచేతనూ, యువజన మండలి ఆఫీసులో జి. శశిధర్ గారిచేతనూ, మునిసిపల్ ఆఫీసులో శ్రీ మునిసిపల్ ప్రెసిడెంటుగారిచేతనూ జండా వందనము జరుపబడినది. ఇంకా డి.ఎఫ్.ఓ. ఆఫీసునందును దవాఖానా, కమర్షియల్ టాక్సు ఆఫీసులనందును, మలేరియా ఆఫీసు పోలీసు స్టేషన్, పోస్టాఫీసులనందునూ, యింకా ఇతర కార్యాలయమునందునూ అత్యుత్సాహముతో జండావందనము జయప్రదముగా జరిగినది.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని పురపాలక సంఘముచే యేర్పాటు చేయబడిన ఆటల పోటీలు 14, 15 తేదీలలో జరుపబడిన రెండురోజుల ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ పురపాలక సంఘాధ్యక్షులవారిచే బహుమతుల ప్రదానములు గావించబడినవి. సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచిర్యాల నాటక కళాసమితి సంగీత పాఠశాల బాలానంద సంఘమువారిచే సంగీత పోటీలు నిర్వహింపబడి గెలిచినవారికి బహుమతులు యివ్వబడినవి.

బంట్వారము (వికారాబాదు)

బంట్వారం తా॥ వికారాబాదు గ్రామము "15 ఆగస్టు" భారత స్వాతంత్ర్య 18వ వార్షికోత్సవము వైభవముగా జరిగినది.

ఉదయము 8 గం॥కు పాఠశాల ఆవరణలో శ్రీ పి. హన్మంతరెడ్డి(ఉపాధ్యక్షులు పంచాయతి సమితి మొమిన్‌పేట)గారుజాతీయ పతాకమునుఎగురవేసిరి బాలురు జాతీయ గీతము పాడిరి శ్రీవీరశెట్టిగారి నేతృత్వమున బాలభటులు పతాక వందనముసల్పిరి

పాఠశాల మైదానములో శ్రీ పి హన్మంతరెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగెను శ్రీ ఎస్. కొల్లంరెడ్డిగారు, శ్రీ ఎస్. పాండురెడ్డిగారు శ్రీ వి. రాఘవులుగారు, శ్రీ ఎ. హన్మంతరావుగారు మరియు శ్రీ వీరశెట్టిగారు ఉపన్యసించిరి.

దౌలతాబాదు (నర్సాపూర్)

దౌలతాబాద్ లోని మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ప్రాతః కాలమున ప్రభాతఫేరి గావించిరి. విదవ వ్యాపార సంఘావరణలో జాతీయ పతాకము గ్రామ సర్‌పంచ్ గారిచే ఎగురవేయబడినది.

దాచవరము (రామన్నపేట)

ఉదయము 5 గంటలకు ప్రభాత్ ఫేరీతిని 8 గంటలకు గ్రామపంచాయతి కార్యాలయములో స్థానిక పాఠశాలలోను జండా వందనములు జరిగినవి. వెంటనే విద్యార్థులు ఊరేగింపు 11 గంటలవరకు చేసిన తరువాత బాలురకు మిఠాయి పంచబడినది. తిరిగి 1 గంటనుండి గ్రామ వయోజనులకు, విద్యార్థులకు ఆటలపోటీలు జరుపబడినవి. చక్కనిచదువు, చక్కని వ్రాత, గణితము, కబడ్డీ, నూరుగజములపర్గు, రెండు వందల గజముల పరుగు, బస్తా పరుగు, త్రాడుఆట, మ్యుజికల్ చైర్ మొదలగు మొత్తం 11 రకముల ఆటల పోటీలు జరుపబడినవి.

పిమ్మట శ్రీ ఎ. అమృతరావు (విద్యా కమిటీ అధ్యక్షులు)గారి అధ్యక్షతన 5 గంటలకు బహిరంగ సమావేశము ప్రారంభించి పోటీలలో గెలిచిన వారికి విద్యా కమిటీ పక్షమున బహుమానములను పంచుట జరిగినది.

శ్రీ బ్రాహ్మణాచారి (విద్యాకమిటీ కార్యదర్శి) గారు శ్రీ టి. హనుమంతరావు గారు తమ సందేశమును ప్రజలకు తెలియజేసిరి.

తదనంతరం శ్రీ ఎం. బాలకృష్ణారెడ్డి సహాయోపాధ్యాయులు గారు స్థానిక పాఠశాల అభివృద్ధికి ప్రజలతోడ్పాటు కోరుచు ఉపన్యసించిరి.

పసిర

ములుగు తాలూకా పసిరలో స్వాతంత్ర్యోత్సవము జయప్రదముగా జరిగినది. స్వాతంత్ర్యోత్సవమున ఉదయము దేశనాయకుల పటము లలంకరించిన బండితో గ్రామమంతయు జయధ్వానములతో ఊరేగింపు జరిగినది. ఫారెస్టు రేంజి ఆఫీసరు శ్రీవాసుదేవరావుగారు తమ ఆఫీసునందును గార్డుల క్వార్టర్సునందును పాఠశాలా భవనమునందున పతాకము నెగురవేసిరి. గ్రామపంచాయతి ఆఫీసు ముందు శ్రీ దూ. వేంకటరమణాచార్యులగారిచే పతాకము ఎగుర వేయబడినది. అనంతరము సమావేశమైన వారిని తోడ్కొని తమ కార్యస్థానమున రేంజి ఆఫీసరు శ్రీ వాసుదేవరావుగారు తేనీరు సేవించిరి. పాఠశాలా పక్షమున జరుపబడిన ఆటల పోటీలలో బాలురు యువకులు దినమంతయు పాల్గొనిరి సాయంకాలము 7 గంటలనుండి స్వాతంత్ర్యోత్సవ సందర్భమున గ్రామ వాసులొసంగిన విరాళములతో గెలిచిన వారలకు రు. 80 లు బహుమతులు పంచిపెట్టబడినవి. గ్రామవాసుల సమావేశపరచి స్వాతంత్ర్యోత్సవ సందర్భమున ఒక సభను పంచాయతీబోర్డువారు జరిపిరి. ఆసభకు శ్రీ కాపాటి వేంకటరమణాచార్యులగారు అధ్యక్షత వహించి దేశనాయకుల త్యాగముచే స్వాతంత్ర్యము లభించిన విధము విపులముగా తెలిపిరి పలువురుఉపన్యసించిరి బాలురకు పెద్దలకు సమావేశమునటి. మధురోపాహారములు పంచిపెట్టబడెను. పతాకోత్సవము నిరుటికంటె వైభవముగా జరుగుటకు కారకులైన పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారైన శ్రీ గోరంట్ల రామదాసుగారికి, విశాలరూపమున తోడుపడిన గ్రామవాసులకు కృతజ్ఞతల తెలుపుటతో సభ ముగిసినది. నిరక్షరాస్యులకు సైతము స్వతంత్ర దినము ప్రాముఖ్యము దానిని జయప్రదముగ నిర్వహించుట ప్రతి పౌరుని కర్తవ్యమను విషయము స్పష్టముగా బోధయైనది. ప్రజాహిత కార్యముల నిర్వహించు గ్రామసేవకులగు శ్రీఆగారెడ్డిగారిని టీచరు పూర్ణచంద్రరావుగారిని ఈ సందర్భములో ప్రశంసింపక తప్పదు.

గంపలపెల్లి

15 వ ఆగస్టునాడు గంపలపెల్లిలో ఉదయం 8 గంటలకు పాఠశాల ఆధ్వర్యాన జాతీయపతాకోత్సవము జరుపబడినది. రాత్రి 8 గంటలకు శ్రీయుత ఎన్. రాజగౌడుగారి అధ్యక్షతన శ్రీముకుందరావుగారుఉపన్యసించారు.

ఈ పల్లెటూరులో సనాతనము నుండి కనివిని యెరుంగ నటువంటి ఉత్సవము, శ్రీవి.ముకుందరావుగారు, శ్రీ ఎన్. రాజగౌడుగారు యీరోజు జరిపి అమాయికప్రజలలో మంచివిజ్ఞానము నెలకొల్పిరి.

హిందీ తరగతుల సమావర్తనోత్సవం, విజయనగర కాలనీ, హైదరాబాదు

హైదరాబాదు హిందీ ప్రేమీమండలి ఆధ్వర్యమున విజయనగర కాలనీలో జరుగుతున్న హిందీ తరగతుల సమావర్తనోత్సవం ది 15-8-60 స్వాతంత్ర్య దినోత్సవమునాడు నాలుగున్నరగంటలకు శ్రీమతి సి అమ్మన్న రాజా ఎం.ఎల్.ఏ అధ్యక్షతను జరిగినది. డాక్టరు ఐ. పాండురంగారావు, హిందీ ఎడ్యుకేషన్ ఆఫీసరు, ఆంధ్ర ప్రదేశ్ వారు సభను ప్రారంభించిరి.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర కార్యదర్శి శ్రీ భాలచంద్రఅప్టే హిందీ నేర్చుకొనవలసిన అవసరాన్ని వివరించారు. దక్షిణ భారత హిందీ ప్రచారసభ- ఆంధ్ర కార్యదర్శి శ్రీ చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారు కాలనీలో జరుగుతున్న హిందీ తరగతుల అభివృద్ధిని వివరించినారు. పిల్లల వినోద కార్యక్రమంతరువాత ఫొటో, తేనీటివిందులతో సభ ముగిసింది.

సుంకిడి (ఆదిలాబాదు)

15వ తేదీన ప్రొద్దున 7 గంటలకు ప్రభాత్‌ఫేరి "గాంధి ఆశ్రమ్" నుండి వెళ్ళెను. ప్రభాత్‌ఫేరిలో పాఠశాల పిల్లలు, ఉపాధ్యాయులు గ్రామపంచాయతి సభ్యులు గ్రామసేవకుడు గ్రామ పెద్దలు ఉండిరి. 7-30 గంటలకు పంచాయతి కార్యాలయమున శ్రీఅల్లూరి కేశవరెడ్డి సర్‌పంచ్‌గారిచే జండా ఎగుర వేయబడెను. 10 గంటలనుండి 12 గంటలవరకు పాఠశాల పిల్లలకు ఆటల పోటీలు జరుపబడెను.

రాత్రి 8 గంటలనుండి బహిరంగ సభ జరుపబడెను. ఈసభకు సర్‌పంచ్ శ్రీ అల్లూరి కేశవరెడ్డి అధ్యక్షత వహించిరి. శ్రీయస్. యన్. ఆచార్య ఉపన్యసించిరి. తర్వాత పాఠశాల పిల్లలు "అశ్వత్థామ" నాటకము వేసిరి.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దత్తప్పగూడెం

(తా॥ రామన్నపేట, జి॥ నల్లగొండ)

తేది 15-8-60 నాడు ఉదయము 5 గంటల సమయమున పాఠశాల ఆధ్వర్యమున ప్రభాతఫేరి చేయించనైనది. ఉదయము 8 గంటల సమయమున శ్రీయుత కంచర్ల రామకృష్ణారెడ్డి గారిచే జండావందనము చేయించబడెను. తదుపరి వారి అధ్యక్షతన పాఠశాల ఆవరణలో శ్రీ కె.లక్ష్మీపతి (పంచాయతి అధ్యక్షుడు) శ్రీ కె. లక్ష్మారెడ్డి మరియు శ్రీ యస్. సత్యనారాయణగార్లు ఉపన్యసించిరి.

తెలంగాణా బీడీ అండ్ జర్దా ఫ్యాక్టరీ కార్మికుల సంఘము

పై సంఘ అధ్యక్షులగు శ్రీ ఆడెపు రాజయ్యగారి అధ్వర్యమున జాతీయ పతాకమును ఎగురవేయనైనది అటుతరువాత జాతీయ పోరాటానికి పోరాడిన నాయకుల గురించి శ్రీ బొడ్డుల బుచ్చిగంగారాంగారు, వాసుదేవరావు గారు కార్మికులకు ఉపన్యసించిరి.

వినాయకచవితి సందుగకు
లిబర్టీ- హైద్రాబాదు నందు ప్రారంభము!
కమాల్ అమ్రోహీస్
దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి
రెండు రోజులు మాత్రమే!
రాయల్
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.
(Trupix)

4 వ విజయవంతమైన సంయుక్త వారం!
రాజ్‌కళా వారి
ఏక్ కెబాద్ ఏక్
పక్కీలాబానూ భోపాలి కవాలి కార్యక్రమం నేత్రములకు మహదానందం కలుగజేస్తుంది
అశోక్ - హైద్రాబాద్
మనోహర్ - సికింద్రాబాద్
2 ఆటలు: 6-30, 9-30.
ఉన్నత తరగతులకు ఎడ్వాన్సు బుకింగు కలదు.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

వాతావరణ సమాచారాలు

మెసర్స్ కల్వ సూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412
హైద్రాబాద్, ఆగస్టు 23
(వల్లా ఒక్కంటికి 120 తేర్లు)

నానకరాంలు	68-0-0	72-0-0
గర్కలు	59-0-0	61-0-0
పాలకుర్లు	65-0-0	67-0-0
24 నంబర్లు	75-0-0	76-0-0
బంగారుతీగెలు	71-0-0	75-0-0
గుజ్జులు	69-0-0	71-8-0
గొల్లె బియ్యం	57-0-0	59-8-0
కుసుమబియ్యం	65-0-0	67-0-0
దొడ్డు బియ్యం	61-0-0	68-8-0
వెంబరు గం॥	64-0-0	67-0-0
సాంబర్లు పాం॥		
కొత్తసాంబర్లు	78-0-0	80-0-0
మాశలు	48-0-0	50-0-0
బన్సిగోధుమలు	74-0-0	77-0-0
కుస్మలు	65-0-0	66-8-0
కందులుపెద్దవి కొ॥	48-0-0	55-0-0
కందులుచిన్నవి కొ॥	45-0-0	48-0-0
మినుములు	58-0-0	66-0-0
పెసలు	49-0-0	50-0-0
బెల్లం	54-0-0	66-0-0
పెసర్లు కొ॥	54-0-0	56-0-0
తెల్లతొన్నలు	49-0-0	51-0-0
పచ్చతొన్నలు	46-0-0	46-0-0
మిరపకాయలు	210-0-0	270-0-0
పసుపు	114-0-0	128-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0	14-8-0
చింతపండు కొ॥	75-0-0	115-0-0
నల్లవులువలు	40-0-0	41-8-0
తెల్లనువ్వులు	180-0-0	185-0-0
పద్దలు	58-0-0	58-8-0
పెద్ద కందిపప్పు	76-0-0	80-0-0
చిన్న కందిపప్పు	64-0-0	68-0-0
సెనగపప్పు	56-0-0	60-0-0
పెసరపప్పు	72-0-0	75-0-0
మినుపపప్పు	75-0-0	76-0-0
ఆముదాలు	70-0-0	70-0-0
లంకపింజ	49-0-0	51-0-0
ఇలాకాయ చి॥	84-0-0	84-9-0
యెర్రనువ్వులు	140-0-0	15 -0-0
యెర్రబొబ్బర్లు	52-0-0	54-0-0
(12 శేర్ల మణుగు)		
అల్లం	12-0-0	12-8-0
యెల్లిగడ్డ	4-0-0	5-8-0
పల్కుమూనె	22-0-0	22-1-0
ఆలుగడ్డ	4-8-0	4-14-0
(16 శేర్ల మణుగు)		
ధనియాలు	16-0-0	19-0-0

ఈప్రకారమే యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టనివరుకులు వరుగవచ్చును. తెప్పించుటకో వచ్చును.

కన్నెపల్లిలో

కన్నెపల్లిలో తేది 15-8-60 సోమవారంరోజున ఉదయము 5 గంటల నుంచి ప్రభాతఫేరీ కార్యక్రమము మంగళ వాద్యములతో ప్రారంభింపబడినది. అనంతరం సరిగా 7-15 నిముషములకు పల్లికుచౌకులో పంచాయతీ కార్యాలయము ముందు గంగాబాలాజీ, సర్‌పంచ్‌గారిచే పతాకారోహణము గావింపబడినది. అటు పిమ్మట పాఠశాలావరణలో మరియు భారీ గ్రామోద్యోగ కార్యాలయాంగణములో వేర్వేరుగా జండా వందనాది కార్యక్రమములు జయప్రదముగా నిర్వహింప బడినవి. తర్వాతవిద్యార్థులకు గ్రామస్థులకు ప్రసాదములు పంచిపెట్టబడినవి. సాయంత్రము నాల్గు గంటలకు సమావేశము గ్రామ సభాధ్యక్షులయిన శ్రీయుత నల్లగొండ రాధాకృష్ణయ్యగారి అధ్యక్షతన జరిగినది.

ఇందు బి. కమలాకర్ రావు, పరిధానోపాధ్యాయులు, పి. లక్ష్మణ్ రావు, ఆర్. గణపత్‌రావు గారలు ఉపన్యసించిరి. విద్యార్థులు రాజసూయ యాగ నాటకమును ప్రదర్శించిరి. ఇందు గ్రామ ప్రముఖులు, అబ్కారీ సబ్ ఇన్సుపెక్టర్, శ్రీ గంగాధర్ రావు పోలీసుపటేలు గారు, యస్. పురుషోత్తంరావుగారు, జి. కిషన్ రావు గారు జి. మధుకర్ రావుగారు, యం రాజన్నగారు మొదలగు యువజన సంఘ నాయకులు స్వాతంత్ర్యోత్సవ కార్యక్రమాలను విజయవంతముగా కొనసాగించిరి.

—...

అఖిలభారత వ్యవసాయ ప్రదర్శనం

పశ్చిమబెంగాల్‌లో డిసెంబరు 11 నుండి జనవరి 31 వరకు

కొత్త ఢిల్లీ, ఆగస్టు 23

పశ్చిమబెంగాల్ లోని దక్షిణేశ్వరములో యీ సంవత్సరము డిసెంబరు 11 నుండి 1961 జనవరి 31 వరకు అఖిలభారత వ్యవసాయప్రదర్శనాన్ని భారత కృషిక సమాజ్‌వారు నిర్వహించనున్నారు. ఇందులో కేంద్రాహార వ్యవసాయ శాఖకు ఏమీ సంబంధం లేదనీ కానిప్రదర్శనములోపాల్గొనవలసిందిగా మాత్రం కృషిక సమాజ్ కోరిందనీ యీవేళ లోకసభలో కేంద్ర వ్యవసాయమంత్రి డా॥ పంజాబ్‌రావు దేశముఖ్ చెప్పారు.

సెంట్రల్ రైల్వే
టెండరు నోటీసు
నెం. 29/8/1960/SC/28
సికింద్రాబాద్‌లో గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ డైనింగ్‌కార్ సర్వీసుకు 1-10-1960 నుంచి 3 నెలల కాలమునకు యూనిఫారములు ఉతుకుటకును, యీ క్రింది పదార్థముల సరఫరాచేయుటకు డివిజనల్ సూపరింటెండెంట్ (కేటరింగ్), సికింద్రాబాద్‌వారి కార్యాలయమునుండి స్వయముగా గాని ల

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం
సిద్దంబర్ బజార్, ఫోన్ నెం. 4890
హైద్రాబాద్, ఆగస్టు 23

బంగారం	182-4-0
ఆర్నోక్ చీఫ్	182-8-0
సవరన్	83-0-0
వెండి 100 తు॥	223-0-0
చిల్లర	2-4-0

BUSIVESS OFFER

ఒక అంగుళము లోపు గలిగి ఆరు అంగుళములు పొడవు తగ్గక పది లేక పన్నెండు అంగుళములు పొడవు మించని రద్దు M. S. రౌండు ముక్కలు సప్లయి చేయగలవారు తమ వద్ద సరుకు ఎంత కలదో, ధర ఎటుల యివ్వగలరో యీ క్రింది ఎడ్రసుకు వ్రాయగలరు. సుమారు సరుకు నూరు టన్నులు కావలెను.

MURTY & SONS
Satyanarayanapuram
D/No 23/27/27,
VIJAYAWADA-2

నగర వార్తలు

శ్రీ గౌతం జన్మదినోత్సవం

ఆదిహిందూ బాలికల ఉన్నత పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాఠశాల వ్యవస్థాపకుడు శ్రీ ఎం. బి. గౌతం జన్మదిన మహోత్సవాన్ని జరుపుకొన్నారు. ఆయన వివేకవర్ధినీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడుగా, ఉస్మానియా విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యుడుగా, పూర్వ హైద్రాబాదు రాష్ట్రశాసనసభ్యుడుగా ఉండినారు.

ఆయన హరిజన సేవక్ సంఘము, ఆదిహిందూ బాలికల పాఠశాల, ఆదిహిందూ సాంఘిక సేవాలీగ్‌లకు కార్యదర్శి, బ్రహ్మసమాజ్ సభ్యుడు.

———

సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ

సెప్టెంబరు 1, 2, 3 తేదీలలో శాసన సభ భవనంలోని కమిటీగదిలో సమావేశమౌతుంది.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు ప్రారంభం	ఆగస్టు	28
ముగింపు	31.	05

సమ్మక్క తిరుణాల

మేడవరం ఆగస్టు 23

మేడవరమున సమ్మక్క తిరుణాల రెండు సంవత్సరముల కొకమారు అతి వైభవముగ జరుగును. ఈ ఉత్సవమునకు తెలంగాణవాసులేగాక దూర దేశస్థులుగూడ వస్తుంటారు. నిరాడంబరముగా చెట్టునీడను కోయ వాండ్రు ఇది జరుపుదురు. ఈ మేడవరము పసిరెకు పదిమైళ్ళ దూరమున భయంకరారణ్య మధ్యమున గలదు. ఉత్సవమునకు వచ్చువారికి ప్రభుత్వమువారు చాల సౌకర్యములు కలిగించుచున్నారు. ధనికులు పేదవారు ఉత్సవమునకువచ్చి నిలువనీడదొరకకఅల్లాడుచున్నారు. సమ్మక్క తిరుణాల వలన వచ్చు ఆదాయముతో ఒక పూజా భవనము కొన్ని సత్రములు గట్టించుట అవసరము. భవన నిర్మాణమునకుకోరినకలప పరిసరమునలభించును.

———

సమితిలో ఆఫ్రికా రాజ్యాల సభ్యత్వం

న్యూయార్కు, ఆగస్టు 22

నూతన ఆఫ్రికా రాష్ట్రాల సభ్యత్వపు దరఖాస్తుల పరిశీలనకు భద్రతా మండలి రేపు సమావేశ మవుతున్నది.

నల్లగొండ జిల్లాకు పారిశ్రామిక వాడ

మంజూరయినదనీ, అది సూర్యాపేటలో నెలకొల్పబడుతుందనీ ప్రకటన

నల్లగొండ, ఆగస్టు 23

వాణిజ్యపరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (నల్లగొండ) శ్రీ దేవారాం ప్రసాద్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం క్రింద జిల్లాకు ఒక పారిశ్రామిక ఎస్టేట్ మంజూరి అయినదని అన్నారు. ఈ ఎస్టేట్‌ను స్వయం సహాయంతో చేపట్టవలసినదన్నారు

సూర్యాపేటలో స్థానికులప్రోత్సాహము ఎక్కువగా ఉన్నందున అక్కడే యీ ఎస్టేట్ నెలకొల్పబడగలదన్నారు.

పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వం యిచ్చేఋణాలతో ఈ ఎస్టేట్ నిర్మించబడుతుంది. భూమి ఖరీదు, భవన నిర్మాణ వ్యయాన్ని పారిశ్రామిక వేత్తలు భరిస్తారు. ప్రభుత్వం, ఆర్థిక కార్పొరేషన్ల నుండి వచ్చేసహాయం మొత్తం అస్తిలో 50 శాతంవరకూ ఉంటుంది. అద్దె కొనుగోలు ప్రాతిపదికపై జాతీయ లఘుపరిశ్రమలకార్పొరేషన్ వారు యంత్ర పరికరాల్ని సరఫరా చేస్తారు.

ఈ ఎస్టేట్ ఆర్థికంగా స్వయంపోషకమయ్యేటట్లు 25 పరిశ్రమల్ని నిర్వహించడానికి 25 గురు సభ్యులకవకాశం కల్పించబడుతుంది.

బ్లాకుల అభివృద్ధి

డిప్యూటీ అభివృద్ధి కమీషనర్ శ్రీ జి.డి. కురేషీ గతవారంలో నల్లగొండ జిల్లాలోని వివిధ సమితులలో పర్యటించి బ్లాకు అభివృద్ధి కార్యక్రమాల్ని పరిశీలించారు.

హుజూర్‌నగర్‌లో ఆయన సమితి అధ్యక్షుడు శ్రీ అప్పారావుతో కలసి లక్కారం, లింగాగిర్‌లలో పర్యటించి వ్యవసాయాభివృద్ధి పైలట్ పథకాన్ని పరిశీలించారు. ఆయన మిర్యాలగూడ, పెద్దవూర, నల్లగొండ పంచాయతీ సమితుల్నికూడ సందర్శించారు.

తిప్పర్తి అంబర్ చరఖా శిక్షణ కేంద్ర ప్రారంభోత్సవం

జిల్లాకలెక్టర్ శ్రీఅల్లాయార్ ఖాన్ ఇక్కడికి సమీపంలోగల తిప్పర్తిలో నిన్న అంబర్ చరఖా శిక్షణ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. హైద్రాబాద్ ఖాదీ సమితి యీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నది.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

ఈ శిక్షణ కేంద్రం గ్రామీణ మహిళలకు ఆదాయమార్గాన్నిస్తుందనిచెప్పి దీన్ని ప్రారంభించిన ఖాదీసమితిని శ్రీ ఖాన్ అభినందించారు.

ఖాదీ సమితి ఇన్స్ట్రక్టర్ ఒకరు నివేదికను సమర్పిస్తూ యింతవరకు 350 అంబర్ చరఖాలు నల్లగొండ, దేవరకొండ,నకిరికల్‌లలోపంపిణీచేయబడినవన్నారు.

తిప్పర్తిలోని శిక్షణ కేంద్రాన్ని మూడుసెలల కాలానికి ఏర్పాటుచేశారనీ, 40 మంది అభ్యర్థులకందు శిక్షణ యివ్వబడుతుందనీ. అది పూర్తయిన తరువాత 50 శాతం సబ్సిడీ ప్రాతిపదికపై అంబర్ చరఖా యివ్వబడుతుందనీ ఆయనన్నారు. (ఎ. ఎస్. ఎస్.)

కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా

(ఒ. వి)

పసిర, ఆగస్టు 23

పసిర వాస్తవ్యుడు ఉత్సాహశాలియగు శ్రీ చామర్తి కోటయ్యగారు తమ రైతుసంఘాధిపత్యముకున కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వమునకు రాజీనామా యొసంగిరి. రాజీనామా అంగీకరింపక కార్యనిర్వాహకులు రాజీనామాను ఉపసంహరించు కొనుమనికోరిరి. కొన్ని అశాంతి కారణముల వలన పార్టీసభ్యత్వమును రైతుసంఘం ప్రెసిడెంటు పదవి నిర్వహింప జాలమనియు ఇంతటితో ఈ సంస్థలతో తనకుఖోక్యములేదనియు రాజీనామా ఉపసంహరించుకొనజాలననియు చామర్తికోటయ్యగారు గ్రామ పంచాయతి సంఘమునకు వ్రాతమూలముగ తెలిపిరి. ముందు ముందు ఏ సంఘమునకు సేవచేయుదురో చూడవలసియున్నది.

———

మైనర్ రేవుల అభివృద్ధి కృషి

తాత్కాలిక కార్యక్రమం సిద్ధం చేయబడిందని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 23

ట్రాన్సుపోర్టు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ రాజ బహదూర్ నేడు లోకసభలో శ్రీ ఎం. ఎల్. త్రివేదీ ప్రశ్నకు జవాబిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికలో మైనర్ రేవుల అభివృద్ధికి తాత్కాలిక కార్యక్రమం సిద్ధం చేయబడిందని ప్లానింగ్ కమీషన్, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి దాన్ని పరిశీలిస్తున్నామనీ అన్నారు.

రాష్ట్రప్రభుత్వాల అభిప్రాయాల దృష్ట్యా ఆ కార్యక్రమాన్ని జాతీయ హార్బర్ బోర్డు వచ్చే అక్టోబర్‌లో సమావేశమై ఖరారు చేస్తుంది.

తృతీయ ప్రణాళిక ముసాయిదాలో మైనర్ రేవులకు కేటాయించిన రు. 10 కోట్లనూ వివిధ రేవులకు పంపిణీచేసే అంశాన్నికూడ ఆ సమావేశం పరిశీలిస్తుందన్నారు.

———

"దేశానికి ఇప్పుడు భగత్‌సింగ్‌ల అవసరం లేదు"

శ్రీ జయప్రకాశ్ నారాయణ

హైద్రాబాద్, ఆగస్టు 23

శ్రీజయప్రకాశ్ నారాయణ నేడు నిజాం కాలేజిలో ఉపన్యసిస్తూ స్వాతంత్ర్య సమరరోజుల ప్రస్తావన వచ్చిన సందర్భంలో భగత్‌సింగ్ ఉదాత్త ఉదంతాన్ని పేర్కొని భావోద్వేగంవల్ల కాస్సేపు యేమీమాట్లాడలేక పోయారు.

స్వాతంత్ర్య సమర రోజుల్లో అవసరమైనటువంటి యువకుల త్యాగాలు నేడు దేశానికి అవసరంలేవని ఆయన తెలిపారు. "నేడు దేశానికి ఉరితీయబడినటువంటి భగత్‌సింగ్‌ల అవసరం తీరింద"ని చెప్పుతూ ఆయన ఇక మాట్లాడజాలక శూన్యదృక్కులతో కూర్చుండిపోయారు.

కొన్ని నిముషముల తర్వాత తన ఉపన్యాసాన్ని మళ్ళీ ప్రారంభిస్తూ "నేను ఆవేశానికి లోనయ్యాను. అది నాజీవితంలో మరువరానిఘట్టం. కాల్చి చంపబడినవారు, జైళ్లలోమరణించిన వారు, ఉరితీయబడినవారు ఇంకా ఈవిధంగా అంతమొందిన వారందరు నాకు జ్ఞాపకమొచ్చారు. ఆరోజుల స్మృతి వాహినిలో కొట్టుకపోయాను. ఈభావావేశానికి లోనైనందులకు నేను విచారిస్తున్నాను" అని ఆయన తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

అనీ వారు పరిస్థితులను బాగు పరచుటకు తగు బాధ్యతలను నిర్వహించుట లేదన్నారు.

భారత దేశం పండిత్‌జీకి (శ్రీ నెహ్రూకు) చెందినదనీ దాని బాగుగులు చూడాల్సినది ఆయనేనన్న ధోరణిలో ప్రజలు వ్యవహరించడం తనకు చాల బాధ కలిగించినదన్నారు. ప్రతిదానికి పండిత్‌జీని నిందిస్తున్నారన్నాడు. ప్రశ్న పత్రాలు కఠినంగా వుంటే దానికిగూడ పండిత్‌జీయే బాధ్యుడన్న భావంతో విద్యార్థులు కుర్చీలు, బల్లలు విరగగొట్టి అల్లరి చేయుట తనను చాల కృంగదీస్తున్నదనీ, తాము దేశం కొరకు చేసిన త్యాగాలు న్యాయసమ్మతమైనవా అని తాను ప్రశ్నించు కొన్నానన్నారు.

నేడే చూడండి!

నీలా ప్రొడక్షన్స్ వారి

సి. ఐ. డి.

(తెలుగు)

తారాగణం:
ప్రేమనజీర్, బి. ఎస్. సరోజ, కుమారి.

జగత్ టాకీస్
సైదాబాద్ - హైద్రాబాద్
(Nima)

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు

సీలువేసిన టెండర్లు క్రింద నుదహరించినపనులకు క్రింది సంతకము దారునిచే తేది 24-9-1960 3 గం॥ లకు వారి ఆఫీసులో తీసుకొనబడును

నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	ధరావతు సొమ్ము	టెండరు సెట్టుఖరీదు
1.	హైడ్రోపవర్ హౌస్ టెయిల్ రేస్ పూలు పెన్ స్టాకు గ్రేడింగు మరియు ట్రాన్సు ఫార్మర్ యార్డు త్రవ్వకములు, లెవిల్ చేయుట మొదలగునవి.	రూ. 70,00,000/-	రూ. 1,75,000/-	రూ. 51/- (అముకపు పన్నుతో సహా)

పై నుదహరించిన పనులు సీలేరు ప్రాజక్టులో జరుగును. సీలేరు నర్సీపట్నం రైల్వే స్టేషన్‌నుండి (విశాఖపట్నం జిల్లా) సుమారు 100 మైళ్లలో నున్నది. టెండరు చేయదలచినవారు రూ. 1,75,000/- లు ధరావతు సొమ్ము కట్టవలెను. నిర్ణయింపబడిన టెండరు దారుడు మొత్తము సెక్యూరిటీ డిపాజిటు క్రింద కాంట్రాక్టు మొత్తములో 5% పై నుదహరించిన ధరావతు సొమ్ము పోను మిగతాసొమ్ము చెల్లింప వలెను. ఏ టెండరుదారులైన ఈ క్రింద ఉదహరింపబడిన G. O. No. M68034 P. W. D. తేది 25-11-1957 ననుసరించి చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీ (ప్రాజక్టు) వారి ఖాతాలో రూ. 50,000/-లు డిపాజిటు చేసియున్నచో సదరు టెండరుదారులు ధరావతు సొమ్ముక్రింద రూ. 70,000/-లు మాత్రమే డిపాజిటు చేయుటకు అనుమతించడ మైనది.

టెండరు సెట్టు ఖరీదు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో గాని, ఏ సబ్ ట్రెజరీలోగాని లేక సూపరింటెండింగు ఇంజనీరు సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీము చింతపల్లివారి ఆఫీసులోగాని ఈక్రింది ఖాతాలో జమ కట్టవలెను.

P. W. III Other Remittance-Receipts on Account of Superintending Engineer Vpper Sileru Hydro Electric Scheme Chintapalli Vizag Dist, Andhra Pradesh.

టెండరు సెట్టు ఖరీదు ఏ పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు సెట్టులు తేది 25-8-1960 నుండి ఈదిగువ సంతకముదారు ఆఫీసు నుండి గాని, సూపరింటెండింగు ఇంజనీరు జనరేషన్ సర్కిల్ (మాన్‌ఖండ్ శాఖ) విశాఖపట్నం నుండిగాని లేక చీఫ్ ఇంజనీరు ఎలక్ట్రిసిటీ (ప్రాజక్టు) హైదరాబాదు పి. ఒ. హైదరాబాదు నుండిగాని పొందవచ్చును.

ఏవిధమైన ఇతర వివరములు కావలసిన ఈక్రింది సంతకముదారుని ఆఫీసులో ఆఫీసుపనికాలములో పొందవచ్చును.

(సం.) కె. రామబ్రహ్మం,
సూపరింటెండింగ్ ఇంజనీరు సీలేరు
హైడ్రోఎలక్ట్రిక్ స్కీము చింతపల్లి
విశాఖజిల్లా.

టెలిగ్రాములు
SEELENGER
CHINTAPALLI

సరసమైన ధరలలో

పిల్లలకు - స్త్రీలకు - పురుషులకు

నవీన దుస్తులకొరకు

ఎదురు చూచుచున్నారా???

మంచిది! దయచేసి దర్శించండి .....
మా అనుభవము వల్ల మీకు అనువైనవి.
త్వరలో అమ్ముడుపోవు దుస్తులు
మాకు విదితము

తరుణము మించలేదు ... దర్శించండి.

డ్రెస్ ల్యాండ్

బషీర్ బాగ్ హైద్రాబాదు

(Bahar)

వర్షాకాలము వచ్చింది!
మీ రవాణాసమస్యల పరిష్కరించుకోండి!

"విల్లిస్"
4 వీల్ డ్రైవ్
జీప్ విత్ ట్రైలర్



స్టేషన్ వాగన్



పికప్ వాన్స్



డెలివరీ వాన్స్



సులభమైన వాయిదా పద్ధతులపై లభించును.

మెయిన్ ఏజన్సీలను సంప్రదించండి :-

ఆటోమోటివ్ మాన్యుఫాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్.

8571, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు.

గ్రామ్స్: "లేమన్" ఫోన్లు: 6511 & 6519

వినాయకచవితి పండుగకు

26 ఆగస్టు 1960 సాయం 2-30 నుండి

ఆంధ్రప్రదేశ్ అంతటా విడుదల

"శాంతి నివాసం" నిర్మాతలచే మరొక మహత్తర సాంఘిక చిత్రము

కుటుంబములకు అత్యుత్తమ కథావస్తువు.

శ్రీ ప్రొడక్షన్ వారి

* అభిమానమ్ *

(తెలుగు)

తారాగణము: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, కె. వి. ఎస్. శర్మ, రమణాచలమ్, నల్లరామమూర్తి, అల్లురామలింగయ్య, సావిత్రి, కన్నాంబ, కృష్ణకుమారి, ఎస్. వరలక్ష్మి వగైరా

దర్శకత్వం: సి. ఎస్. రావు.
సంగీతము: ఘంటసాల.

కమల్ - హైద్రాబాదు అలంకార్ - సికింద్రాబాదు
రోజూ 3 ఆటలు: 2.3, 6-00, 9-30.
రామా- వరంగల్ రమేష్- నిజామాబాద్
హెచ్చు తరగతులకు అడ్వాన్స్ బుకింగ్.
(Nima) —రాజశ్రీ విడుదల.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ అత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మీసైజు 137 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరకాండ)
(డెమ్మీసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) పోమెనీ హంగర్సు- నవల
(తెలుగు అనువాదము)
డెమ్మీసైజు 811 పేజీలు (పోస్టేజిపేరే) } రూ. 2-00

మేనేజరు
గోలకొండ పత్రిక
బషీర్ బాగ్‌రోడ్, హైద్రాబాద్.

జంటనగరములలోని వార్త!

దొంగా జమీన్, చౌకరి, సుజాత చిత్రముల నిర్మాత మరొక అత్యద్భుత సాంఘిక చిత్రమును అందచేయుచున్నారు.

బిమల్ రాయ్ ప్రొడక్షన్స్

* ఫరఖ్ *

తా॥ సాధన, వసంతచౌదరీ, మోతీలాల్ వగైరా.

దర్శకత్వం: బిమల్ రాయ్,
సంగీతం- కథ: సలీల్ చౌదరి.

ఆగస్టు 26 శుక్రవారమునుండి ప్రారంభం

దిల్ షాద్ హైద్రాబాద్ — మినర్వా సికింద్రాబాద్

టలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥ ఆటలు: 3-30, 6-30, 9-30.
హై తరగతులకు అడ్వాన్సు బుకింగ్ కలదు.
నిజామ్ మరియు ఆంధ్రకు డిస్ట్రిబ్యూటర్లు:-
(Nima) — రషీద్ మెహతా & కంపెనీ

Edted Printed and Published byN. NarothamReddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda PrintingPress Hyderabad A. P.